మన సమగ్ర
RNI NO:TGTEL/25/A5443
# ప్రజావాణి
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 01.06.2026 | సంపుటి : 01 | సంచిక : 146 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 01.06.2026 | Volume : 01 | Issue : 146 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

# తీవ్ర విషాదం..

**- మంజీరా నదిలో మునిగి బావ, బావమరిది మృతి**



**హైదరాబాద్ మే 31:** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలో ఆదివారం ఉదయం ఒక తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు మంజీరా నదిలో మునిగి బావ, బావమరిది ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. మండల కేంద్రానికి చెందిన గంగొండ (43), ఆయన బావ అయిన రెంజల్ మండలం బోర్గం గ్రామానికి చెందిన గంగారం (50), గంగొండ చిన్న కుమారుడు సంతోష్‌తో మిగతా2లో...

# తుంగభద్ర తీరం.. కన్నీటి సంద్రం

**బాలుడిని రక్షించబోయి ప్రవాహంలో నలుగురు గల్లంతు**
**నదిలో గాలింపు.. మరో నాలుగు మృతదేహాలు వెలికితీత**
**ఎమ్మిగనూర్ దవాఖానలో మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి**
**భౌతికకాయాలు కుటుంబసభ్యులకు అప్పగింత**



**అయిజ,మే 31:** ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా మంత్రాలయంలో సత్యనారాయణస్వామి వ్రతానికి వచ్చి సమీపంలోని తుంగభద్రా నదిలో స్నానానికి వెళ్లి ఐదుగురు గల్లంతయిన ఘటన శనివారం చోటుచేసుకొన్నది. ఐదేళ్ల బాలుడిని రక్షించబోయి నదీ ప్రవాహంలో మరో నలుగురు మిగతా2లో...



## రాష్ట్ర రాజకీయాలు, పార్టీ తీరు తెన్నులపై చర్చ

**- ఖర్గేతో సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతల భేటీ**

**హైదరాబాద్, మే 31:** రాష్ట్రంలో పాలన ఎలా సాగుతుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరా తీశారు. హైదరాబాద్ మీదుగా గుల్బర్గా వెళ్తూ .. శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ఖర్గే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మిగతా2లో...

# జావీద్ కుటుంబానికి అండగా ఉంటాం

**సంతాప సభలో మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజహరుద్దీన్,**
**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఎంపీ రఘురాం రెడ్డి**



**ఖమ్మం, మే 31:** కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ జావీద్ అందించిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఖమ్మం నగర కమిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ సంతాప సభను ఖమ్మం వైఎస్సార్ నగర్ సమీపంలోని రెడ్ హిల్స్ లోని జావీద్ స్వగృహంలో నిర్వహించారు. ఈ సభకు వారంతా హాజరై నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించిన మిగతా2లో...



## అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం : కేటీఆర్

**హైదరాబాద్ , మే 31:** రైతు డిస్కం పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నారని, అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో సాగుకు రోజుకు 3 గంటల మిగతా2లో...

# చాంపియన్ వన్స్‌మోర్

**● వరుసగా రెండో టైటిల్ సొంతం ● ఫైనల్లో గుజరాత్‌పై ఘనవిజయం ● అదరగొట్టిన విరాట్ కోహ్లీ**


2లో



అహో.. బెంగళూరు. సుదీర్ఘ నిరీక్షణకు తెర దించి గతేడాది తొలి ఐపీఎల్ కప్‌ను ముద్దాడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నుంచి మరో అ'ద్వితీయ' షో. గుజరాత్ టైటాన్స్‌తో ఫైనల్‌కు ముందు సమవుజ్జీల పోరుగా భావించినా.. తాము బరిలోకి దిగితే వార్ వన్‌సైడే అని రజత్ సేన నిరూపించింది. ఆర్‌సీబీ బౌలర్ల ధాటికి అతికష్టంగా 150 పరుగులు దాటిన టైటాన్స్‌కు ఫలితమేంటో ముందే తెలిసొచ్చింది. అనంతరం ఛేజింగ్ రారాజు విరాట్ కోహ్లీ అజేయ హాఫ్ సెంచరీతో కడదాకా నిలిచి, బెంగళూరు వరుసగా రెండోసారీ కప్‌ను ముద్దాడేలా చేశాడు. అటు బెంగళూరు ఫ్యాన్స్ 'ఈ సాలనూ కప్ నమ్దే' అంటూ విజయ సంబరాలతో మైమరిచి పోయారు. ఇక క్వాలిఫయర్2లో చూపిన పోరాట పటిమను సొంత గడ్డపై పునరావృతం చేయలేక గిల్ సేన నిరాశలో మునిగింది.



## బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభిస్తాం

**● ఉచిత బస్సు ప్రయాణంతో గ్రామీణ ప్రాంతాల్లో బస్సులకు డిమాండ్ ● ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి పొన్నం ప్రభాకర్ ● మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పెద్దపల్లి బస్‌డిపో స్థల పరిశీలన**

**పెద్దపల్లి,మన జనప్రగతి మే 31:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్‌డిపో మిగతా2లో...

# సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం

**కార్మిక కుటుంబాలకు రక్షణ కవచం రూ. కోటి ప్రమాద బీమా**
**సహజ మరణానికి రూ.10 నుంచి రూ.15 లక్షలు**
**ఇప్పటి వరకు 45 కుటుంబాలకు రూ.41 కోట్ల సొమ్ము చెల్లింపు**




**హైదరాబాద్ , మే 31:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెట్ (ఎస్‌సీసీఎల్) కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద బీమా పథకాలను అమలు చేస్తోంది. కార్మికులు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 1.25 కోట్ల వరకు బీమా అందుతోంది. అలాగే సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు ఎలాంటి ప్రీమియం లేకుండా రూ.10 నుంచి రూ.15 లక్షల ఉచిత బీమాను కూడా కల్పిస్తున్నారు. ఈ సదుపాయం కోసం కార్మికులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులు, వారి కుటుంబాలకు సైతం రూ. 30 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని సంస్థ అమలు చేస్తోం ది. ప్రమాదాల వల్ల కుటుంబ మిగతా2లో...

# టార్గెట్ తెలంగాణ!

**2029 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీల కసరత్తు**
**టీడీపీ, జనసేనకు రాష్ట్రంలో చోటు కల్పించేందుకు బీజేపీ యత్నం**
**టీడీపీ కేడర్ తనవెంటే ఉండేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాలు**
**దానిలో భాగమే అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ**
**రేపు హైదరాబాద్‌లో పవన్‌కళ్యాణ్ జనసాదక్ సమ్మేళనం**
**జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీకోసం సన్నద్ధం**




**హైదరాబాద్ మే 31:** రాష్ట్రంలో 2029 ఎన్నికల కోసం రాజకీయ వ్యూహాలు ఇప్పటి నుంచే ప్రారంభమయ్యాయి. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని బీజేపీ తీవ్రంగానే ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే ఒంటరిగా తాము అధికారంలోకి రాలేమనే విషయం ఆపార్టీ అధినేతలకు స్పష్టంగా తెలుసు. పొరుగు రాష్ట్రం మిగతా2లో...



2లో

## అమెరికాతో రాజీ పడే ప్రసక్తే లేదు

**● ఇరాన్ స్పష్టీకరణ ● ప్రముఖ మీడియాసంస్థ ఐసీడబ్ల్యూ సీటీపీ వెల్లడి ● ఒప్పందానికి చేరువగా ఉన్నాం.. చర్చలు విఫలమైతే సైనిక చర్య తప్పదు : ట్రంప్**

# చాంపియన్ వన్స్‌మోర్

**అహ్మదాబాద్ మే 31:** ఐపీఎల్-19వ సీజన్‌లోనూ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఏకపక్ష ఫైనల్లో ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 75 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఆర్‌సీబీకిది వరుసగా రెండో టైటిల్ కాగా.. అటు 2022లో తొలిసారి విజేతగా నిలిచిన గుజరాత్ ఫైనల్లో ఓడడం ఇది రెండోసారి. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 155 పరుగులు చేసింది. సుందర్ (37 బంతుల్లో 5 ఫోర్లతో 50 నాటౌట్), నిశాంత్ (18 బంతుల్లో 3 ఫోర్లతో 20), బట్లర్ (23 బంతుల్లో 1 ఫోర్‌తో 19) మాత్రమే రాణించారు. రసిఖ్‌కు మూడు.. భువనేశ్వర్, హాజెల్‌వుడ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో బెంగళూరు 18 ఓవర్లలో 5 వికెట్లకు 161 పరుగులు చేసి గెలిచింది. వెంకటేశ్ అయ్యర్ (16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 32), డేవిడ్ (17 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 24) వేగం చూపారు. రషీద్‌కు రెండు వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా విరాట్ కోహ్లీ, 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా వైభవ్ సూర్యవంశీ నిలిచారు.

# సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం

(మొదటి పేజీ తరువాయి)

పెద్దను కోల్పోయి ఆర్థికంగా కుంగిపోయి ఛిన్నాభిన్నం అయ్యే పరిస్థితుల్లో చిక్కుకున్న జీవితాలకు సంస్థ అందిస్తున్న బీమా భరోసాగా నిలుస్తోంది. 2024లో ప్రారంభమైన ఈ పథకం నేడు దేశవ్యాప్తంగా బీమా రంగంలో ఒక విప్లవాత్మక చేయూతగా మారింది. **పలు బ్యాంకులతో ఒప్పందం** కార్మికుల ప్రమాద బీమా అమలుకు సింగరేణి సంస్థ పలు బ్యాంకులతో ఒప్పందం చేసుకుంది. కార్పొరేట్ శాలరీ అకౌంట్స్ కలిగి ఉన్న కార్మికులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులు ప్రమాద బీమా పథకం కింద 1.25 కోట్ల రూపాయలను చెల్లించడానికి సింగరేణితో ఒప్పందం చేసుకొని అమలు చేస్తున్నాయి. సంస్థలో పనిచేస్తున్న 40,275 మంది ఉద్యోగులకు ఈ బీమా వర్తిస్తోంది. సింగరేణి ఉద్యోగులు వ్యక్తిగతంగా పలు ప్రమాద బీమా పథకాలలో సభ్యులుగా ఉన్నప్పటికీ ఆ పథకాల కింద నిబంధనల ప్రకారం ఎంతో కొంత సొమ్మును ఇన్సూరెన్స్ కింద చెల్లిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సింగరేణిలో పలు బ్యాంకులు అమలు జరుపుతున్న ప్రమాద బీమా పథకానికి ఎవరూ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ఒప్పందం జరిగింది. దీనిపై కార్మికులు, కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా..** సింగరేణి ఉద్యోగులు ఎవరైనా అనుకోని ప్రమాదాల లో మృతి చెంది నప్పుడు వారి కుటుం బాలు తీవ్రమైన మానసిక వేదనతో పాటు, ఆర్థిక ఇబ్బందు లను కూడా ఎదుర్కో వాల్సి వస్తుంది. ఇటువంటి సమయంలో ప్రమాద బీమా పథకం వారికి అండగా ఉంటోంది. ఉచిత ప్రమాద బీమా పథకం కింద రెండేండ్ల కాలంలో వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 32 మందికి రూ.28 కోట్లు చెల్లించడం జరిగింది. అలాగే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా 13 మందికి రూ.13 కోట్లను చెల్లించడం జరిగింది. సాధారణం గా ఇటువంటి బీమా పథకంలో చేరాలంటే ప్రీమియం అమౌంట్ గా ఎంతో కొంత చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో పని చేస్తున్న ప్రదేశాలు, వయస్సును బట్టి పెద్ద మొత్తంలో ప్రీమియం కూడా చెల్లించాల్సి ఉంటుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ ఫలితంగా ఎటువంటి ప్రీమియం చెల్లింపు లేకుండానే ఉచితంగా ఈ 10 లక్షల రూపాయల సహజ మరణ బీమా పథకాన్ని కూడా బ్యాంకులు అమలు జరుపుతున్నాయి. పొరుగు సేవల సిబ్బందికీ రూ.40 లక్షల ప్రమాద బీమా అంద జేస్తున్నారు. సింగరేణిలో దాదాపు 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తు న్నారు. అలాగే విశ్రాంత సింగరేణి ఉద్యోగులకూ కూడా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నారు. **రెండు కుటుంబాలకు చెక్కుల అందజేత** ప్రమాదంలో మృతి చెందిన సింగరేణికి చెందిన రెండు కుటుంబాలకు ఉచిత ప్రమాద బీమా పథకం కింద రూ.1.25 కోట్ల చెక్కులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం అందజేశారు. కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగంలో చేరిన 18 నెలలకే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంతోష్, అలాగే ప్రమాద వశాత్తు మృతి చెందిన రంజిత్ కుమార్ కుటుంబాలు లబ్ది పొందాయి. సంపాదించే ఇంటి పెద్దలు మరణించడంతో దిక్కులేని స్థితిలో ఉన్న తమకు సంస్థ ప్రారంభించిన ఉచిత బీమా ఎంతగానో ఉపయోగ పడిందని వారు పేర్కొన్నారు.

# బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

స్థలాన్ని ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయరమణారావుతో కలిసి ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్టు తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని కార్మికులు అనవసర ఆందోళన చెందొద్దని తెలిపారు.

# అమెరికాతో రాజీ పడే ప్రసక్తే లేదు




**టెహ్రాన్/వాషింగ్టన్ మే 31:** శాంతి ఒప్పందానికి ముందు ఎంఓయూ (అవగాహనా ఒప్పందం) కుదుర్చుకునేందు కు ఇరాన్, అమెరికా తీవ్రంగా కృషి చేస్తున్నాయి. అయితే ఎంఓయూను ఖరారు చేయడానికే చాలా కాలం పడుతోంది. దీనికి కారణం దానిలోని ప్రతి పదాన్ని విశ్లేషించి, చర్చించాల్సి వస్తోంది. ఒక అంశానికి, మరో అంశానికి మధ్య ఉన్న సంబంధాన్ని నిశితంగా పరిశీలి స్తున్నారు. ఉదాహరణకు ఎంఓయూ కుదిరిన తర్వాత 60 రోజులలోగా తుది ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణ యించారు. అయితే ఈ 60 రోజుల ప్రక్రియను వారాల తరబడి కొనసాగుతున్న కాల్పుల విరమ ణకు పొడిగింపుగా భావిస్తారా లేదా శత్రుత్వానికి ముగింపుగా భావిస్తారా అనేది తెలియడం లేదు. ఎంఓయూను కేవలం ఒకే పేజీలో పొందుపరిచారు. దీనిలో దాదాపు డజను అంశాలు మాత్రమే ఉన్నాయి. అయినప్పటికీ అది అంత తేలికగా తేలే విషయంగా కన్పించడం లేదు. **ట్రంప్ తాజా డిమాండ్లతో పరిస్థితి జటిలం** 'వారు ఏయే అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నారో, తొలి దశలో ఏ మేరకు రాయితీలు ఇవ్వడానికి సుము ఖంగా ఉన్నారో స్పష్టంగా తెలియాల్సి ఉంది. అప్పుడే దౌత్య పరి ష్కారం సాధ్యపడుతుంది' అని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఇటీవల చెప్పారు. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణను దీర్ఘకాలిక పరిష్కారంగా మార్చే విష యంపై ఇరుపక్షాలు తాత్కాలికంగా ఒప్పందానికి వచ్చాయని అమెరికా అధికారులు తెలిపారు. అయితే రెండు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక డిమాండ్లను తెర పైకి తీసుకురావడంతో పరిస్థితి జటిలంగా మారింది. హార్ముజ్ జలసంధిని తెరవాలని, ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆయన కోరుతున్నారు. దీనికి ఇరాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విదేశాలలో స్తంభింపజే సిన తన ఆస్తులను తక్షణమే విడుదల చేయాలని ఇరాన్ పట్టుబడుతుండగా ట్రంప్ దానిపై పెదవి విప్పడం లేదు. అమెరికా డిమాండ్లు వాస్తవానికి అభ్యర్థనలేనని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై వ్యాఖ్యానించారు. ఏదేమైనా ఎంఓయూపై చర్చలు మాత్రం ఇంకా పురోగతిలోనే ఉన్నాయని తెలుస్తోంది. **హార్ముజ్‌పై...** హార్ముజ్ జలసంధిలో మూడు నెలలుగా వాణిజ్య నౌకల రాకపోకలు స్తంభించిపోవడంతో ముడి చమురు, నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ముందుగా నౌకాయానంపై ఒప్పందానికి రావాలని ఇరు పక్షాలు భావిస్తున్నాయి. జలసంధిని వెంటనే తెరవాలని, ఎలాంటి సుంకాలు-నియంత్రణలు లేకుండా నౌకాయానాన్ని అనుమతించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. జలసంధిలో అమర్చిన మందుపాతరలను తొలగించాల్సిన బాధ్యత ఇరాన్‌దేనని కూడా ఆయన అంటున్నారు. అదే సమయంలో ఇరాన్ ఓడరేవుల దిగ్బంధాన్ని ఎత్తివేస్తామని చెప్పారు. అయితే ఒమన్‌తో కలిసి అంతర్జాతీయ జలమార్గం మీదుగా నౌకల రాకపోకలను పర్యవేక్షించే హక్కు తనకు ఉన్నదని ఇరాన్ అంటోంది. హార్ముజ్‌లో ఒమన్ ప్రమేయాన్ని వ్యతిరేకించడంతో పాటు దానికి ట్రంప్ హెచ్చరికలు కూడా జారీ చేస్తున్నారు. హార్ముజ్‌లో ఇరాన్ నియంత్రణలు, ఏర్పాట్లు స్వభావరీత్యా శాశ్వతమైనవి, అవి తాత్కాలికమైనవేమీ కావని పార్లమెంటుకు చెందిన జాతీయ భద్రతా కమిషన్ అధిపతి ఇబ్రహీం అజిజి స్పష్టం చేశారు. **హార్ముజ్‌ను తెరిస్తేనే ఆర్థిక డిమాండ్ల పరిష్కారం** విదేశాలలోని బ్యాంకులలో ఉన్న అనేక బిలియన్ డాలర్ల ఇరాన్ ఆస్తులను అమెరికా స్తంభింపజేసిందని, వాటిని వెంటనే విడుదల చేయాలని టెహ్రాన్ డిమాండ్ చేస్తోంది. అయితే హార్ముజ్‌ను ఇరాన్ తిరిగి తెరిచినప్పుడే ఇది జరుగుతుందని అమెరికా సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. 'తదుపరి నోటీసు జారీ అయ్యే వరకూ నగదు బదిలీ జరగదు' అని ట్రంప్ కూడా తెలిపారు. ఎంఓయూకు రెండు దేశాలు అంగీకరిస్తే 24 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఇరాన్ ఆస్తులను అమెరికా విడుదల చేయాల్సి ఉంటుంది. తుది ఒప్పందం కుదిరిన తర్వాత ఇరాన్ పునర్నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి నిధిపై కూడా చర్చలు జరుగు తున్నాయి. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల కారణంగా 270 బిలియన్ డాలర్ల మేర నష్టం జరిగిందని ఇరాన్ అధికారులు అంచనా వేశారు. కాగా హార్ముజ్‌ను తిరిగి తెరిచినప్పుడే ఇరాన్‌పై విధించిన ఆంక్షల ఎత్తివేత జరుగుతుందని కూడా అమెరికా చెబుతోంది. తద్వారా టెహ్రాన్ ఆర్థిక డిమాండ్లను హార్ముజ్‌తో ముడిపెట్టేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. **లెబనాన్‌పై...** ఇరాన్'అమెరికా మధ్య జరుగుతున్న చర్చలలో లెబనాన్ అంశం కూడా ముందుకు వస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు సహా అన్ని వైపుల నుంచి యుద్ధం ఆగిపోవాల్సిందేనని ఇరాన్ పట్టుబడుతోంది. అయితే ఇజ్రాయిల్ దళాలు మాత్రం దక్షిణ లెబనాన్‌లోకి చొచ్చుకుపోతూ విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. అదే సమయంలో హిజ్బొల్లా కూడా ఇజ్రాయిల్ దళాలపై రాకెట్లు, డ్రోన్లు ప్రయోగిస్తోంది.

# తీవ్ర విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ఆదివారం ఉదయం గొర్రెలను కడిగేందుకు మంజీరా నదికి వెళ్లారు. అక్కడ నదిలో గొర్రెలను శుభ్రం చేస్తున్న సమయంలో గంగారం ప్రమాదవశాత్తు లోతులోకి వెళ్లి నీటిలో మునిగిపోయారు. గమనించిన గంగొండ తన బావను కాపాడేందుకు తక్షణమే రంగంలోకి దిగి ప్రయత్నించినప్పటికీ, దురదృష్టవశాత్తు ఆయన కూడా నీట మునిగి మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడంతో గ్రామంలో తీవ్ర శోకసంద్రం నెలకొంది.

# తుంగభద్ర తీరం.. కన్నీటి సంద్రం

(మొదటి పేజీ తరువాయి)

కొట్టుకుపోగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. శనివారం ధనుశ్ మృతదేహం లభ్యంకాగా, ఆదివారం ఏపీ ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపట్టి సతీశ్ (35), యవన్‌చంద్ర (5), సంధ్య (22), రాఘవేంద్ర (25) భౌతికకాయాలను వెలికితీశారు. తహసీల్దార్ రమాదేవి, సీఐ దస్తగిరి పర్యవేక్షించారు. మృతదేహాలను ఎమ్మిగనూర్ దవాఖానకు తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించి, కుటుంబసభ్యులకు భౌతికకాయాలను అప్పగించారు. సతీశ్, యవన్‌చంద్ర తండ్రీకొడుకులుకాగా.. కుమారుడిని రక్షించేందుకు వెళ్లిన తండ్రితోపాటు మరో ముగ్గురు నీటి ప్రవాహంలో మునిగి ప్రాణాలు కోల్పోవడం ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది.

# రాష్ట్ర రాజకీయాలు, పార్టీ తీరు తెన్నులపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు.. ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల గురించి వాకబు చేశారు., పార్టీ బలోపేతానికి నేతలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఖర్గే సూచించినట్టు సమాచారం.

# జావీద్ కుటుంబానికి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి జావీద్ అని అన్నారు. జావీద్ ను ఆనాటి బీఆర్ఎస్ పార్టీ ఎంతో ఇబ్బంది పెట్టిందని తెలిపారు. జావీద్ వ్యాపారాల్లో నష్టం వచ్చేలా చేసిందని, అయినా వాటన్నింటిని ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. జూన్ లో జావీద్ కు పదవి రావాల్సి ఉందని, సన్మాన సభ జరగాల్సిన స్థలంలో సంతాప సభ నిర్వహించాల్సి వస్తోందని అనుకోలేదన్నారు. రాజకీయ హామీగా కాకుండా భవిష్యత్ లో జావీద్ కుటుంబానికి, ఆయన అనుచరులకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ఈ సభలో ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర విత్తన గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, కొండబాల కోటేశ్వరరావు, బాలసాని లక్ష్మీ నారాయణ, సుడా చైర్మెన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సంబాని చంద్రశేఖర్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మానుకొండ రాధా కిషోర్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ చాలన్నారని, ఇప్పుడు మాటమార్చి రైతు డిస్కం ఏర్పాటు చేస్తామంటున్నారని అన్నారు. అది రైతు మెడకు ఉరి పెట్టే డిస్కం అని మండిపడ్డారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక సమయంలో స్థానికంగా ఆరు వేల ఇళ్లు కట్టిస్తామన్నారని, ఇప్పటివరకు ఆరు ఇళ్లు అయినా నిర్మించారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి 420 హామీలను అమలు చేసి చూపించాలని అన్నారు. కేసీఆర్ అప్పులు చేసి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారని, రూ.4 లక్షల కోట్ల అప్పులు చేసిన రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

# టార్గెట్ తెలంగాణ!

(మొదటి పేజీ తరువాయి)




ఆంధ్రప్రదేశ్‌లో మిత్ర పక్ష?లుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలకు తెలంగాణలో స్థానం కల్పించేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలను పోటీ చేయించి, బలాబలాలు అంచనా వేయాలని వ్యూహరచన చేస్తున్నారు. దానిలో భాగంగానే రాష్ట్రావతరణ రోజైన జూన్ 2వ తేదీ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ-జనసేన సాధక్ సమ్మేళనం' పేరుతో ఓ సభను ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు తనపార్టీ కేడర్‌ను సిద్ధం చేయడమే ఈ సభ ఉద్దేశ్యమని తెలుస్తుంది. మరోవైపు తెలంగాణలో టీడీపీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని ఇటీవలి మహానాడులో తీర్మానం చేశారు. దానిలో భాగంగా రాష్ట్రంలో ఆపార్టీ కార్యక్రమాలు పెరుగుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌తో పాటు టీడీపీ ఓట్లను కూడా రాబట్టడంలో సక్సెస్ అయ్యి, అధికారాన్ని దక్కించుకున్నారు. అయితే టీడీపీ కేడర్ బీజేపీవైపు మళ్లకుండా తనవెంటే ఉండేలా రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారు. ఇటీవల అమీర్‌పేటలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. దాన్ని వ్యతిరేకించిన బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలే చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీచేయాలనేది వ్యూహంగా కనిపిస్తుంది. అదే సమయంలో టీడీపీ కేడర్‌కు దగ్గరగా ఉంటూనే, ప్రభుత్వ నెగటివ్ ఓట్‌బ్యాంక్‌ను చీల్చడం కోసం తెలంగాణ రక్ష?ణ సమితి (టీఆర్ఎస్)ని వాడుకోవాలనేది రేవంత్‌రెడ్డి వ్యూహంగా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు తెలంగాణలో బలంగా ఉన్న టీడీపీ.. రాష్ట్ర విభజన తర్వాత బలహీనపడింది. 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి 15 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. అయితే వారంతా బీఆర్ఎస్‌లో చేరడంతో టీడీపీ పూర్తిగా బలహీనపడింది. ఆ ఎన్నికల్లో ఆపార్టీకి 28,28,492 ఓట్లు వచ్చాయి. 2018లో కాంగ్రెస్, వామపక్షాలతో జతకట్టి పోటీ చేసినా బీఆర్ఎస్ ముందు నిలబడలేకపోయింది. అయితే అప్పుడు కూడా టీడీపీకి తెలంగాణలో 7,27,714 ఓట్లు వచ్చాయి. 2023 ఎన్నికల్లో ఆపార్టీ పోటీచేయలేదు. ఆ ఓట్లన్నీ కాంగ్రెస్‌కు మళ్లడంతో రేవంత్‌రెడ్డి విజయం సాధించారు. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి రావడంతో తెలంగాణలో కూడా ఆపార్టీలను కాపాడుకోవడం, నిలబెట్టుకోవడంపైనే ఇప్పుడు ఆయా పార్టీల అధినేతలతో పాటు కాంగ్రెస్‌కూడా తాపత్ర యపడుతోంది. ఇక జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తెలంగాణలో పార్టీ నిర్మాణం, జిల్లా స్థాయి కమిటీల బలోపేతం, యువతను ఆకర్షించే కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పార్టీ వైఖరి లాంటి అంశాలపై స్పష్టత ఇవ్వనున్నారు. కొన్నేళ్లుగా టీడీపీ, జనసేన ఏపీ రాజకీయాలకే పరిమితం అయినా, 2024లో ఏపీలో అధికా రంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు మారాయి. దీనితో ఇప్పుడు ఆపార్టీల దృష్టి తెలంగాణపై పడింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీచేసి, మేయర్ పీఠాన్ని దక్కించుకుంటే, ఆ ఊపు తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందనే ధీమా ఆపార్టీల్లో కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ కూడా ఆంధ్రాఓటర్ల నాడిని పట్టేందుకు తహతహలాడుతున్నాయి.

# పెద్దపల్లి బస్ డిపో పనులు వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం :

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల డిమాండ్ పెరిగింది
- ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు
- ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 31:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ విజయరమణారావు, మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో నిర్మాణ పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలను మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సుల కోసం డిమాండ్ గణనీయంగా పెరిగిందని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని, ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్మికులకు సంబంధించిన అన్ని అంశాలను సానుకూలంగా పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని సూచించారు.ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, ఆర్టీసీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్లు తెలిపారు.ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలను త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించిన అనంతరం భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు లేదా అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కార్మికులు అనవసర ఆందోళనలకు గురికావద్దని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ విజయరామణారావు ఆర్ టి సి డీ పో ఇంచార్జీ రాంగోపాల్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ ప్రకాశరావు గ్రంధాలయ ఛైర్మెన్ అన్నయ్య గౌడ్ మున్సిపల్ ఛైర్మెన్ నుగిల్లా మల్లయ్య కౌంశాలర్లు గుజ్జుల కుమార్ మంథని నర్సింగ్ ఉప్పు రాజు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.బొడ్డుపెల్లి శ్రీనివాస్ భూతగడ్డ సంపత్ తూముల సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త ప్రత్యామ్నాయంగా అవతరించిన 'తెలంగాణ రక్షణ సేన' (TRS)



**మన సమగ్ర ప్రజావాణి మే 31 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా యువత భారీగా ఆకర్షితులవుతోంది. పార్టీ ఆవిర్భావ సమయం నుంచి ప్రజల్లోకి బలంగా వెళ్తున్న సిద్ధాంతాలు, ముఖ్యంగా ఐదు ప్రధాన ఎజెండాలతో కూడిన "పాంచజన్యం" నినాదం నియోజకవర్గంలోని యువతీ యువకులను విశేషంగా ప్రభావితం చేస్తోంది.సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కలబ్ గుర్ దయాకర్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా వందల సంఖ్యలో యువకులు, స్థానిక నాయకులు పార్టీలో చేరుతుండటంతో క్షేత్రస్థాయిలో టీఆర్ఎస్ (రక్షణ సేన) శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.యువతను కదిలిస్తున్న 'పాంచజన్యం' ఎజెండా సమాజంలో సమూల మార్పులే ధ్యేయంగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రకటించిన 'పాంచజన్యం' ప్రణాళికే తమ పార్టీకి శ్రీరామరక్ష అని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వచ్చే నెల (జూన్) 7వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని 'తెలంగాణ తల్లి' విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. పార్టీ అధికారికంగా ఏర్పాటైన తర్వాత జిల్లాలో జరిగే మొదటి కీలక కార్యక్రమం కావడంతో స్థానిక నాయకత్వం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

# భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ వేడుకలు

- జై శ్రీరామ్, భారత్ మాతాకీ జయ్" నినాదాలతో మారుమోగిన కొండగట్టు



**రాయికల్; మే 31 (ప్రజావాణి) :** జగిత్యాల జిల్లాలో శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో అధిక జ్యేష్ఠ మాసం శుక్లపక్ష పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన 41వ గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తులు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఉదయం 5 గంటల నుండి భక్తులు గిరిప్రదక్షిణ ప్రారంభించగా, మధ్యాహ్నం 12 గంటల వరకు సుమారు 40 వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి గిరిని చుట్టి తరించారు.గిరిప్రదక్షిణ వ్యవస్థాపక ఆచార్యులు, చిలుకూరు బాలాజీ ఆలయ శివాలయ ప్రధాన అర్చకులు శ్రీశ్రీశ్రీ సురేష్ ఆత్మారాం మహారాజ్ 41వ గిరిప్రదక్షిణను ప్రారంభించారు. భక్తుల "జై శ్రీరామ్", "భారత్ మాతాకీ జయ్" నినాదాలతో శ్రీకొండగట్టు ప్రాంతం మారుమోగింది.ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ,శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి అనుగ్రహం పొందేందుకు గిరిప్రదక్షిణ గొప్ప ఆధ్యాత్మిక సాధన అని, దీని వల్ల సర్వగ్రహ దోషాలు, శని పీడలు తొలగి భగవత్కృప లభిస్తుందని అన్నారు.ఒకసారి గిరిప్రదక్షిణ చేసిన పుణ్యం కోటి సార్లు మూలవిరాట్ చుట్టూ ప్రదక్షిణ చేసిన ఫలితంతో సమానం అని వివరించారు.ప్రదక్షిణ రకాలను వివరిస్తూ, ఆత్మలో పరమాత్మను స్మరిస్తూ చేసేది ఆత్మ ప్రదక్షిణ, ఆలయం చుట్టూ తిరిగేది ప్రాకార ప్రదక్షిణ, అడుగులో అడుగు వేసుకుంటూ చేసేది పాద ప్రదక్షిణ, శిఖరం చుట్టూ తిరిగేది గిరి ప్రదక్షిణ అని తెలిపారు.రాబోయే గిరిప్రదక్షిణకు భక్తులు "స్వీట్ బాల్స్"తీసుకురావాలని మహారాజ్ కోరారు. వాటిలోని విత్తనాల ద్వారా అడవుల్లో పండ్ల చెట్లు పెరిగి, కోతులు, వన్యప్రాణులకు ఆహార కొరత లేకుండా చేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ యు పి పి జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,టీజీ యూడబ్ల్యూఎస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, రాయికల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు గన్నవరం గంగాధర్,టిపీఆర్టీయు జిల్లా అధ్యక్షులు శ్రీధర్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు ప్రాణాన్ని బలిగొన్న మృత్యువుల వచ్చిన లారీ

- లారీ అతివేగం నిండు ప్రాణం తీసిందాంటున్న స్థానికులు





**మన సమగ్ర ప్రజావాణి మే 31 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** రాంసాన్ పల్లి పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పాముల స్రవంతి, అనిల్ కుమార్ బైక్ పై వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో స్రవంతి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.అనిల్ కు తీవ్రగాయల పాలయ్యాడు.ప్రమాదం అనంతరం లారీ డ్రైవర్ వాహనంతో అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.స్రవంతి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పరారైన లారీని గుర్తించి డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమం:తొలి దశ నుంచి రాష్ట్ర ఆవిర్భావం వరకు ఓ చారిత్రక ప్రస్థానం






**మంథని నియోజక వర్గం, మే 31, ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం భారతదేశ చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన ప్రజా ఉద్యమాలలో ఒకటిగా నిలిచింది. 1956లో ఆంధ్ర రాష్ట్రం, హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతం విలీనం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. విలీనం సమయంలో తెలంగాణ ప్రజల హక్కులు, ఉద్యోగాలు, వనరుల పరిరక్షణ కోసం "జెంటిల్మెన్స్ అగ్రిమెంట్" అమలు చేస్తామని హామీ ఇచ్చినా, అవి పూర్తిగా అమలు కాలేదన్న భావన ప్రజల్లో పెరిగింది.1969లో "జై తెలంగాణ" ఉద్యమం ఉధృతమైంది. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఈ ఉద్యమంలో వందలాది మంది ప్రాణత్యాగాలు చేశారు.అయితే రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ ఉద్యమం ఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయింది.తరువాతి దశల్లో కూడా తెలంగాణ ఆకాంక్ష ప్రజల్లో సజీవంగానే కొనసాగింది. 1990ల చివర్లో ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ మళ్లీ బలపడింది. 2001 ఏప్రిల్ 27న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీని స్థాపించి ప్రత్యేక తెలంగాణ సాధనను ఏకైక లక్ష్యంగా ప్రకటించారు. దీంతో మలిదశ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది.2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, ఉద్యోగులు, న్యాయవాదులు, ప్రజా సంఘాలు ఉద్యమంలో భాగస్వాములయ్యాయి. 2009 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ప్రకటన చేసినప్పటికీ, తదనంతర పరిణామాలతో ప్రక్రియ ఆలస్యమైంది.2010 నుంచి 2013 వరకు తెలంగాణ ప్రాంతంలో మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె,సాగరహారం,ఛలో అసెంబ్లీ వంటి అనేక కార్యక్రమాలు జరిగాయి. తెలంగాణ ప్రజల ఆకాంక్ష దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. చివరకు 2013 జూలై 30న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.2014 ఫిబ్రవరిలో భారత పార్లమెంట్ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించగా, 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశ 29వ రాష్ట్రంగా అధికారికంగా ఆవిర్భవించింది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ప్రకటించారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ ఉద్యమం ప్రజాస్వామ్య పోరాటాలకు ఆదర్శంగా నిలిచి, భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయింది.

# బాధల గాధల గాయాలపాలై బతుకులు ఇచ్చిన నా తెలంగాణ!!!

- తెలంగాణ అనేది భౌగోళిక స్వరూపం కాదు అది భగ్గున మండిన భాస్వరం



దశాబ్దాలుగా ప్రజల హృదయాల్లో నిలిచిన భావోద్వేగం దోపిడీ పీడనలకు ఎదురొడ్డి నిలిచి ప్రజల రుధిరంతో నిండిన ఆత్మగౌరవం తల్లి తెలంగాణ విముక్తి కోసం వేలాది యువకుల బలిదానాల త్యాగఫలం తెలంగాణను చెరబట్టిన ముష్కరులను తరిమి కొట్టేందుకు గుతుపలు పట్టి తరిమిన పోరాటాల క్షేత్రం పల్లీలు పట్టనీయులు కవులు కళాకారులు మేధావులు కలిసి బతికిన దేవాలయం జనపదం జానపదం బతుకమ్మ బోనాలు సమ్మక్క సారక్క నాగోబా జాతరల పోతురాజు చిందుల స్మృతి వనం కులాలు మతాలు జాతులు ప్రాంతాలు సబ్బండ వర్ణాలు కలగలిసిన సమ్మిళితం ఎన్నో చరిత్రలకు సాక్షి భూతంగా నిలిచిన నా తెలంగాణ పదం డిక్షనరీలో లేదని అనేది ఎవడురా?

అజయ్ గడిపెల్లి మంథని, పెద్దపెల్లి జిల్లా:

# అంత్యపుష్కరాలు దుద్దిళ్ల కుటుంబానికి ఏటీఎంలా మారాయి:

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్









**మంథని నియోజక వర్గం, మే 31, ప్రజావాణి:** సరస్వతి అంత్య పుష్కరాలను దుద్దిళ్ల కుటుంబం ఆదాయ వనరుగా మార్చుకుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరంలో పుష్కర స్నానం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, పుష్కరాల ఏర్పాట్లకు కేటాయించిన రూ.30 కోట్ల వ్యయానికి సంబంధించిన లెక్కలు ప్రజలకు వెల్లడించడం లేదన్నారు. ఆర్‌టీఐ ద్వారా వివరాలు కోరినా సరైన సమాచారం ఇవ్వడం లేదని విమర్శించారు.40 లక్షల మంది భక్తులు వస్తారని ప్రచారం చేసి చిరు వ్యాపారులను నష్టపరిచారని, ఆశించిన స్థాయిలో భక్తులు రాక వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విఐపీలకు మాత్రమే ప్రత్యేక సౌకర్యాలు కల్పించి, సాధారణ భక్తులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి పారదర్శకత పాటించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మరణించిన ఉపాధ్యాయుడి కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , మే 31:** ఇటీవల అకాల మరణం చెందిన పెద్దపల్లి మండలం రంగాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, పీఆర్టీయూటీఎస్ (PRTU TS) సంఘం క్రియాశీల సభ్యుడు కల్వల శ్రీనివాస్ కుటుంబానికి సంఘం తరపున ఆర్థిక చేయూత అందించారు.సంఘం రాష్ట్ర సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో మృతుని సతీమణి ధనలక్ష్మికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కల్వల శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘం అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షుడు మెతుకు తిరుపతి, ప్రధాన కార్యదర్శి లక్కర్స్ రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిలువేరు సదాశివ, నీలం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓల్లే శ్రీనివాస్, జిల్లా నాయకులు కాసర్ల శ్రీనివాస్, కజ్జం రాజు, దొమ్మటి రాజేందర్, కర్నె రాజు, తాళ్ల నరేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాంత కుమార్ కు ఘన సన్మానం..

- గ్రామ కమిటీ అధ్యక్షులు బడెంపల్లి నరేష్ కాంగ్రెస్ పార్టీ



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,మే31:** దోమ మండల్ నూతన అధ్యక్షుడునీ శాంత కుమార్ నీ బడెంపల్లి నరేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు వారిని మర్యాదపూర్వకంగా తమ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు పార్టీ కోసం మేము కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. అధ్యక్షుల ఆదేశాల మేరకు మేం పని చేస్తామనీ తెలిపారు. పార్టీ పటిష్టత కోసం కట్టుబడి ఉంటామని.ఎమ్మెల్యే సూచనలను తప్పకుండా పాటిస్తామని.మండల అధ్యక్షులు పిలుపు మేరాకు సిద్ధం గా ఉన్నామని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలియజేశారు. మండల అధ్యక్షుడు శాంత కుమార్ ని సన్మానించినందుకు నరేష్ కి ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటానని. ప్రజల సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తెస్తే.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి తెలియజేసి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

# అగ్ని వీర్ కు ఎంపికైన యువకులు.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 31:**కమాన్ పూర్ మండలంలోని పలువురు యువకులు అగ్ని వీర్ కు ఎంపికయ్యారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కుక్క కుమార్ ఆధ్వర్యంలో కే జి ఏ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్, కోచింగ్ తీసుకున్న అంబేద్కర్ నగర్ కు చెందిన మల్యాల శ్రీవర్ధన్ దాసరి పల్లెకు చెందిన నూకల గణేష్లు ఎంపిక కావడం జరిగిందని కోచ్ కుక్క కుమార్ తెలిపారు.తాను యువకులకు ఇస్తున్న ఆర్మీ ,పోలీస్, సిఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్,బిఎస్ఎఫ్,లలో పలువురికి శిక్షణ ఇవ్వగా 2025లో జరిగిన ఇంటర్వ్యూలో హాజరై విజయ కేతనాన్ని ఎగరవేశారు. ఇప్పటికే వందకు పైచిలుకు కుక్క కుమార్ ఆధ్వర్యంలో వివిధ ఉద్యోగాల్లో ఉద్యోగాలు సాధించారు.ఇద్దరు యువకులు విజయం సాధించడం పట్ల కుక్క కుమార్ అభినందనలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. వివిధ రంగాల్లో కోచింగ్ ఇచ్చిన వాసాల రమేష్,కర్రె శ్రీనివాస్,నరసింహులు,శరత్ తదితరులు యువకులను అభినందించారు.

# కమాన్ పూర్ లో మంత్రులకు ఘన స్వాగతం.



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి మే 31**కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద రాష్ట్ర మంత్రులు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లను కాంగ్రెస్ శ్రేణులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.పెద్దపల్లి నుండి మంథనికి కాళేశ్వరం కు మంత్రులు వెళ్తున్న సందర్భంగా క్రాస్ రోడ్ వద్ద కొద్దిసేపు ఆగడం జరిగింది. దీంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, ఏఎంసి చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు,శ్రీ ఆదివరాహస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, గుమ్మడి శ్రీనివాస్,బంగారు కళ్యాణి మహేష్,ఉప సర్పంచులు చొప్పరి శేఖర్, కొత్తపల్లి సతీష్,శ్రీ ఆది వరహా డైరెక్టర్ లు తీగల రాజయ్య, బొజ్జ సతీష్,మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, పిడుగు నరసయ్య,మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, నాయకులు అంబిరి శ్రీనివాస్, బర్ల రాజు,ఎజ్జగిరి రాజు, గోపాల భూమయ్య,లల్లు, వెంగలి రాజయ్య,దామెర దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా సత్యం

- అభినందించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు.





**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి మే 31:**కమాన్ పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో సర్పంచులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని రంగు సత్యనారాయణ గౌడ్ పేరును ప్రతిపాదించి బలపరిచి ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కమాన్ పూర్ ఎక్స్ రోడ్ వద్దకు వచ్చిన సందర్భంగా రంగు సత్యం గౌడ్ సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో ఆయనను అభినందించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ సత్యనారాయణ గౌడ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రంగు సత్యనారాయణ గౌడ్ తోటి సర్పంచులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శిలారపు మల్లయ్య,గుమ్మడి శ్రీనివాస్,పొనగంటి కుమార్,బంగారి కళ్యాణి మహేష్,బొంగోని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మునిదేవునిపల్లి పంచాయతీ రికార్డులు మాయమా..?

- పంచాయతీలో లేవు... అధికారుల వద్ద ఉన్నాయా..? వ్యక్తుల చేతుల్లోనా..?




**కొండాపూర్, మే 31(ప్రజావాణి):**మునిదేవునిపల్లి గ్రామపంచాయతీ రికార్డుల వ్యవహారం ప్రస్తుతం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా గ్రామపంచాయతీలో జరిగిన ఆర్థిక లావాదేవీలు, అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై మాజీ, ప్రస్తుత పాలకవర్గాల మధ్య పరస్పర ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఒకరిపై ఒకరు వ్రాతపూర్వక ఫిర్యాదులు చేసుకోవడంతో వ్యవహారం జిల్లా అధికారుల దృష్టికి చేరింది.15వ ఆర్థిక సంఘం నిధుల కింద వచ్చిన సుమారు రూ.7 లక్షలను ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా గ్రామపంచాయతీ ఖాతా నుంచి ఇతర ఖాతాలకు మళ్లించారని గ్రామస్తులు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఎంపీడీఓలకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై పలు వార్తాపత్రికల్లో కథనాలు కూడా వెలువడ్డాయి.ఫిర్యాదుల నేపథ్యంలో స్పందించిన జిల్లా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి రికార్డులను పరిశీలించినట్లు సమాచారం. అప్పట్లో రికార్డులను సీజ్ చేశారనే ప్రచారం జరిగినప్పటికీ ప్రస్తుతం ఆ రికార్డులు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో లేవని స్థానికులు చెబుతున్నారు.రికార్డులు ఎక్కడ..?

గ్రామపంచాయతీకి సంబంధించిన కీలక రికార్డులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అవి అధికారుల వద్ద ఉన్నాయా..? లేక ఇతర వ్యక్తుల వద్ద ఉన్నాయా..? అనే అంశంపై గ్రామంలో విస్తృత చర్చ జరుగుతోంది.

తప్పులను కప్పిపుచ్చే ప్రయత్నమా..?గతంలో జరిగిన ఆర్థిక అక్రమాలను సవరించేందుకు లేదా రికార్డుల్లో మార్పులు చేసేందుకు వాటిని బయటకు తీసుకెళ్లారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రస్తుత పాలకవర్గం ఈ అంశంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తోంది.

విచారణ పూర్తయినా చర్యలేవీ ఎందుకు..? అక్రమాలపై విచారణ పూర్తి చేసి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గ్రామస్తుల్లో మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. తుది నిర్ణయం కలెక్టర్ తీసుకుంటారని అధికారులు పేర్కొంటున్నారు.ప్రజల డిమాండ్ మునిదేవునిపల్లి గ్రామపంచాయతీ రికార్డుల వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, రికార్డులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయో బహిర్గతం చేయాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హెల్త్ కార్డుల కోసం జీతంలో కోత విధించడం సరికాదు

- ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి.లేనిచో ఉద్యమం తప్పదు
- టిపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జోగ రాంబాబు

**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం మే 31 :**రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆరోగ్య పథకానికి సంబంధించి అధికారికంగా హెల్త్ కార్డులు జారీ చేయకుండానే ముందస్తుగా ఆర్థికశాఖ మే నెల జీతంలో కోతలు విధించడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నట్టు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి జోగరాంబాబు తెలిపారు. ఇంతవరకు ఆర్థిక శాఖ విధివిధానాలను ప్రకటించకుండానే,ఏ హాస్పిటల్స్ ఈ స్కీం కింద వర్తిస్తాయో తెలపకుండానే,ఎలాంటి వ్యాధులకు సంబంధించి చికిత్సలు చేస్తారో తెలపకుండానే,ముందస్తుగా ఉద్యోగుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే కోతలు విధించారు.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఆరోగ్యశాఖకు సంబంధించిన వెబ్సైట్లో ఉద్యోగుల వివరాలు కూడా పూర్తిగా నమోదు కాలేదని, మే 31 వరకు నమోదు చేయడానికి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని,ఇంతవరకు పూర్తిగా నమోదు కాకుండానే ఏ విధంగా కోత విధిస్తారని వారు ప్రశ్నించారు.



భార్యాభర్తలు ఉద్యోగులైన పక్షంలో ఏ విధంగా నమోదు చేసుకోవాలో ఇంతవరకు ఎలాంటి పూర్తిస్థాయి వివరణ అందుబాటులో ఉంచలేదని,అదేవిధంగా మే 30 వరకు కూడా వెబ్సైట్లో చాలా మార్పులు చేశారని,ఇంకా పూర్తిస్థాయి మార్పులు కూడా చేయాల్సిన అవసరం ఉందని అధికారులు తెలియజేస్తున్న తరుణంలో,చడి చప్పుడు లేకుండా జీతంలో కోత విధించడం అన్యాయమని వారు చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ద్వారా అభిప్రాయాలను సేకరించి,ఆరోగ్య కార్డుల జారీలో మార్గదర్శకాలు తయారు చేసి,విడుదల చేయాలని, ప్రత్యేకంగా ఎవరైతే ఈ పథకంలో చేరడానికి ఆసక్తి చూపుతారో వారికే కోత విధించాలని,ఇష్టం లేని వారికి కోత విధించకుండా నిబంధనలు తయారు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తనకు తానుగా ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించి రక్షణ తీసుకోవాల్సిన బాధ్యత నుంచి తప్పించుకునే క్రమంలో ఒక కొత్త విధానానికి శ్రీకారం చుడుతూ,ఉద్యోగుల నుంచి ప్రీమియం చెల్లింపును కోరింది.దీనిని కొన్ని సంఘాలు వ్యతిరేకించాయి. అయినా ప్రభుత్వం ఆరోగ్య కార్డులు జారీకి సిద్ధమైంది.కానీ అందరూ ఉద్యోగులకు ఆరోగ్య కార్డుల కొరకు కోత విధించడం అన్యాయమని,ఉద్యోగుల దగ్గర ఆప్షన్ తీసుకొని మాత్రమే కోతలు విధించాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ఇప్పుడునెల జీతంలో ముందస్తుగానే కోత విధించారనీ,ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని విధించిన కోతను మళ్ళీ మే నెల జీతంలో కలిపి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధమవుతున్నామని వారు తెలిపారు.

# చెరువులో "నల్ల బంగారం"పై అనుమానాల మబ్బులు..!

- అనుమతులను మించి నల్లమట్టి తరలింపా..? ప్రజల్లో సందేహాలు -- అధికారుల స్పష్టత కోసం ఎదురుచూపులు.

**కొండాపూర్, మే 31 (ప్రజావాణి):**మండలంలోని కొండాపూర్ పెద్ద చెరువు నుంచి జరుగుతున్న నల్లమట్టి తరలింపు ప్రస్తుతం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. రైతుల పొలాలకు సారవంతమైన మట్టిగా ఉపయోగపడాల్సిన నల్లమట్టి వ్యాపార అవసరాల కోసం ఇటుక బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతుల పేరుతో జరుగుతున్న ఈ వ్యవహారంలో స్థానికులకు అవకాశాలు కల్పించకుండా బయటి ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.వివరాల్లోకి వెళితే, కొండాపూర్ పెద్ద చెరువు సర్వే నంబర్ 536లో సుమారు 153 ఎకరాల విస్తీర్ణం ఉంది. చెరువులో నీరు లేని సమయంలో పూడికతీత చేపట్టి రైతుల పొలాలకు నల్లమట్టిని తరలించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అయితే ప్రస్తుతం కొందరు స్థానికేతర వ్యాపారులు జిల్లా కలెక్టర్ అనుమతులతో పాటు ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల నుంచి అనుమతులు పొందినట్లు చెబుతూ పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారని సమాచారం.

నిబంధనలు అమలవుతున్నాయా..?మైనింగ్ నిబంధనల ప్రకారం చెరువులో గరిష్టంగా ఒకటిన్నర మీటర్ లోతు వరకు మాత్రమే పూడికతీత చేపట్టాలి. ప్రతి టిప్పర్‌కు వెయ్‌బ్రిడ్జ్‌లో బరువు నమోదు చేయడం, రోడ్ల సామర్థ్యానికి మించి లోడుతో వాహనాలు నడపకుండా చూడడం, మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారో స్పష్టమైన రికార్డులు నిర్వహించడం తప్పనిసరి.అయితే క్షేత్రస్థాయిలో ఈ నిబంధనలు పూర్తిగా అమలవుతున్నాయా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతుల మేరకే పూడికతీత జరుగుతోందా..? చెరువు భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదో అధికారులు తరచూ పర్యవేక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నాడు వ్యతిరేకం... నేడు మద్దతా..?గతంలో అనుమతులు లేకుండా నల్లమట్టి తరలింపును తీవ్రంగా వ్యతిరేకించిన కొందరు నాయకులే ప్రస్తుతం గ్రామపంచాయతీ తీర్మానాల ద్వారా మద్దతు తెలుపుతున్నారని గ్రామంలో చర్చ సాగుతోంది. గత వైఖరికి భిన్నంగా ఇప్పుడు అనుమతులకు మద్దతు ఇవ్వడం వెనుక రాజకీయ, ఆర్థిక కారణాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్థానికులకు అవకాశం ఎందుకు దక్కలేదు..? మండలానికి చెందిన వ్యాపారులు, స్థానిక యువతకు అవకాశం కల్పించి ఉంటే ఉపాధి అవకాశాలు పెరిగేవని పలువురు అభిప్రాయపడుతున్నారు. బయటి ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం వెనుక కారణాలేమిటని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రయోజనాల కంటే వ్యాపార ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారులు స్పందించాల్సిందే

చెరువు పూడికతీత పేరుతో జరుగుతున్న నల్లమట్టి తరలింపు పూర్తిగా నిబంధనల ప్రకారమే సాగుతోందా..? చెరువు నిర్మాణానికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారా..? భారీ వాహనాల రాకపోకలతో గ్రామ రోడ్లు





దెబ్బతినకుండా పర్యవేక్షిస్తున్నారా..? అనే అంశాలపై సంబంధిత శాఖల అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. రైతులకు ఉపయోగపడాల్సిన నల్లమట్టి నిజంగా 'నల్ల బంగారం'గా మారి వ్యాపార వస్తువుగా మారిందా..? లేక ప్రభుత్వ అనుమతులతో పారదర్శకంగా తరలిస్తున్నారా..? అనే ప్రశ్నలకు అధికారుల సమాధానం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# గ్రామభివృద్ధిపై మంత్రులను కలిసిన సుందిల్ల కాంగ్రెస్ నాయకులు







**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 31:**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను ఆదివారం మంథనిలో మర్యాదపూర్వకంగా కలిసిన సుందిళ్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, సుందిళ్ల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్,గర్రేపల్లి నరేష్ గౌడ్,రామగిరి స్టాలిన్, ఈ సందర్భంగా సుందిళ్ల గ్రామ అభివృద్ధి,గ్రామంలో చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పన,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఇతర అభివృద్ధి అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు,సౌకర్యాలు కల్పించి తమవంతు సహకారం అందించాలని కోరడం జరిగింది.ఈ వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి, సుందిళ్ల గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి పట్ల తమ కట్టుబాటును మరోసారి వెల్లడించారు.

# ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ నుంచి ఆర్మీ సోల్జర్‌గా ఎంపికైన శ్రీశాంత్ ముదిరాజ్.



**రాయపోల్ మే 31( ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని చిన్న మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీశాంత్ ముదిరాజ్ భారత ఆర్మీలో సోల్జర్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ లో శిక్షణ పొందిన శ్రీశాంత్ తన కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించాడు. రాయపోల్ మండలంలో ఇప్పటివరకు మొత్తం 9 మంది యువకులు ఆర్మీ సోల్జర్లుగా ఎంపిక కాగా, వారిలో 8 మంది ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ నుంచే ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు చైర్మన్ నీల చంద్రం (రిటైర్డ్ ఆర్మీ )మాట్లాడుతూ గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ అందించడం ద్వారా దేశ సేవకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.శ్రీశాంత్ ముదిరాజ్ సాధించిన విజయానికి గ్రామ పెద్దలు, యువకులు, స్నేహితులు అభినందనలు తెలియజేస్తూ, ఆయన మరెంతో మంది యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# రోడ్డుకు అడ్డుగా ట్రాన్స్ఫార్మర్...

- స్థానిక కౌన్సిలర్ పై 7వ వార్డు ప్రజలు ఆగ్రహం.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 31:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 18 వ వార్డులో రోడ్డుకు అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి పక్కకు ఏర్పాటు చేయాలని స్థానిక వార్డు ప్రజలు కోరుతున్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని , మరి టర్నింగ్ మూలమలుపు వద్ద ఉండడం వలన వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఇట్టి ట్రాన్స్ఫార్మర్ ను నాలుగు ఫీట్లు వెనుకకు మార్చాలని విద్యుత్ అధికారు లను కోరుతున్నారు. స్థానిక కౌన్సిలర్ ఇట్టి ట్రాన్స్ఫార్మర్ ను పక్కకు మార్చకుండా చూసి చూడనట్లు వ్యవహరించడం పై ఏడవ వార్డుకు వెళ్లే వాహన దారులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మరణించిన కుటుంబాలకు అండగా పీఎస్ఆర్ ట్రస్టు..

- కాకరవాయిలో 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సేవలను కొనియాడిన కాంగ్రెస్ నాయకులు..





**తిరుమలాయపాలెం,ప్రజావాణి, మే 31** సమాజంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో పీఎస్ఆర్ ట్రస్టు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాకరవాయి గ్రామంలో నవంబర్ నెల నుంచి ఈ ఏడాది ఏప్రిల్ నెల వరకు వివిధ కారణాలతో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఈ సహాయం అందించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రామసహాయం నరేష్ రెడ్డి మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో బాధిత కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. అలాంటి సమయంలో వారికి కొంతైనా ఊరటనిచ్చే ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా సేవనే పరమావధిగా తీసుకుని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. పేదలు, నిరుపేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. మరణించిన కుటుంబాలకు అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వారి పట్ల ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చూపుతున్న మానవీయ దృక్పథానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్ మాట్లాడుతూ..గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారికి కొంత ధైర్యం, భరోసా కలుగుతుందని అన్నారు. ప్రజా సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మాజీ ఎంపీపీ మంగీలాల్ మాట్లాడుతూ..గ్రామాల్లో సామాజిక బాధ్యతతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.పీఎస్ఆర్ ట్రస్టు చేస్తున్న సేవలను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కట్కూరి శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యురాలు కొత్తపెల్లి ఉష, ప్యాక్స్ మాజీ డైరెక్టర్ గుండాల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు కొత్తపెల్లి మల్లయ్య, మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ, కొత్తపెల్లి నాగన్న, గుండెబోయిన శ్రీశైలం, కొత్తపల్లి సురేష్, గుండాల మహేష్, కొత్తపెల్లి రవి, నల్లగట్టు కిరణ్, నల్లగట్టు ప్రభాకర్, నల్లగట్టు మల్సూర్, నల్లగట్టు నగేష్, దామెర్ల కృష్ణ, బోర దేవేందర్, గుండెబోయిన అనిల్, దండ లింగయ్య, మోర రమేష్, కొత్తపెల్లి జైల్ కృష్ణ, గంట్ల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకులు దోనెపెల్లి వినోద్ కుమార్, మక్కాల శివశంకర్, వీరబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూలీలు






**ప్రజావాణి మే 31. (పుల్కల్ మండల్)** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగుతుంది ఇట్టి పథకంలో పనిచేసే కూలీలకు దినసరి 300. రూపాయలు చెల్లించాలి కానీ అది ఎక్కడ అమలు కావడం లేదు ఏదో నామమాత్రపు ఒక్కో కూలికి దినసరి కూలి 260.280 రూపాయలు రావడం ఎంతవరకు సమంజసం అని కూలీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు ఎర్రటి ఎండలో పనిచేసినప్పటికీ కనీసం పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం టెంటు వంటి సదుపాయాలు లేకపోవడంతో కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారు అంతేకాకుండా పనిచే సి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు తమ డబ్బులు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తమ రెక్కాడితే కానీ డొక్కనిండని నిరుపేదలు బిక్కు బిక్కుమంటూ తాము కష్టం చేసిన డబ్బుల కోసం ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నారు కావున సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి నిరుపేదలను ఆదుకోవాలని పలు గ్రామాల ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు

# ఉద్యమకారుల సంక్షేమ హామీలను జూన్ 2న ప్రకటించాలి

- బెజ్జంకి డిగంబర్


వినతి పత్రం


**మంథని నియోజక వర్గం, మే 31, ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు బెజ్జంకి డిగంబర్ కోరారు. ఈ మేరకు బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యమకారులకు నెలవారీ పెన్షన్, ప్రత్యేక గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు), ఇళ్ల స్థలాలు, అలాగే రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 సందర్భంగా ముఖ్యమంత్రి ద్వారా ఈ అంశాలను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువత మరియు ఉద్యమకారులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన గౌరవం, సంక్షేమం కల్పించాలని డిగంబర్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి హామీలను అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మేడిపల్లి డివిజన్ వినాయక నగర కాలనీలో పర్యటించిన: మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,









**మేడిపల్లి మే 31( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ వినాయక్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు,కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలతో కలిసి విస్తృత స్థాయి ప్రజా పర్యటన నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించారు.

తాగునీటి సమస్యతో అల్లాడుతున్న ప్రజలు

కాలనీలో ప్రధాన సమస్యగా తాగునీటి కొరత ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగు నుంచి ఐదు రోజులకోసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతుండటంతో ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీటి సరఫరాలో నిర్లక్ష్యం కారణంగా ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని,దీనివల్ల అదనపు ఆర్థిక భారం పడుతోందని ప్రజలు వాపోయారు.ఈ నేపథ్యంలో జలమండలి అధికారులు వెంటనే స్పందించి కనీసం వారానికి రెండు రోజులైనా క్రమబద్ధమైన నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

- విద్యుత్ స్తంభాల సమస్యతో ప్రమాద భయం

కాలనీలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపోయి నెలల తరబడి అలాగే ఉన్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు,వృద్ధులు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో దెబ్బతిన్న స్తంభాలు ఉండటం వల్ల ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న భయం నెలకొందన్నారు.పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా,త్వరలోనే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

- చెత్త కుప్పలతో దయనీయంగా మారిన పారిశుద్ధ్యం

వినాయక్ నగర్‌లోని అనేక గల్లీలు, ఖాళీ స్థలాలు చెత్త కుప్పలతో నిండిపోయిన దృశ్యాలను బీఆర్ఎస్ నాయకులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇండ్ల మధ్యలో ఉన్న ఖాళీ ప్లాట్లలో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు,ఈగలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని స్థానికులు వివరించారు. చెత్త కుప్పల్లో పందులు, ఎలుకలు,వీధి కుక్కలు సంచరిస్తూ ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా గాలికొదిలేశారని ప్రజలు మండిపడ్డారు.

- ఇందిరమ్మ ఇళ్లపై ప్రజల ఆవేదన

ప్రజా పర్యటన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కూడా పలువురు స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇల్లు వస్తుందనే ఆశతో దరఖాస్తు చేసుకున్న పేద కుటుంబాలకు వివిధ కారణాలు చూపుతూ అన్యాయం జరుగుతోందని వాపోయారు.ఇందిరమ్మ ఇల్లు కావాలని అడిగితే పేదవాడి పరిస్థితిని చూడకుండా,నీ ఇల్లాలు మెడలో పుస్తెల తాడు ఉందిగా' అని కాంగ్రెస్ నాయకులు సమాధానం చెబుతున్నారు. సొంత ఇల్లు లేని కుటుంబం కష్టాలు కనిపించడం లేదు కానీ మహిళ మెడలో ఉన్న పుస్తెల తాడు మాత్రం కనిపిస్తోంది. పేదల కన్నీళ్లను తుడవాల్సిన ప్రభుత్వం అర్హులను అనర్హులుగా మార్చే పనిలో పడింది. ఇదేనా కాంగ్రెస్ చెప్పిన సామాజిక న్యాయం? ఇదేనా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు?" అని ప్రశ్నించారు.

అధికారుల తక్షణ స్పందన

ప్రజల సమస్యలను విన్న బీఆర్ఎస్ నాయకులు వెంటనే మున్సిపల్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిస్థితి తీవ్రతను వివరించారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చెత్త తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులు దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వగా, జలమండలి అధికారులు నీటి సరఫరా సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, గృహ నిర్మాణ పథకాల వంటి అంశాల్లో ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,కొడె పోచయ్య, నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్,మల్లం వెంకటేష్, మేడబోయిన విజయ్ కుమార్,తిరుపతి రెడ్డి,అక్కల శ్రీనివాస్, ఆంజనేయులు,యాసారం శ్రీనివాస్,శ్యామల శ్రీనివాస్, బుల్లెట్ శంకర్,మునికుంట్ల కిరణ్ గౌడ్,కోనేటి వెంకన్న, పింగళి జోగిరెడ్డి,గడీల జగన్ రెడ్డి,పాశం నరేందర్ రెడ్డి,సతీష్,శ్రీనివాస్ రెడ్డి, రాయాల అశోక్,అమర్ పటేల్,తిరుమలేష్,మధుసూదన్,పుల్ల శ్రీనివాస్,వారికల శ్రీనివాస్,కైసర్,కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఈహెచ్ఎస్ వేతనాల కోతపై డిటిఎఫ్ ఆగ్రహం




**చెన్నారావుపేట మే 31 ప్రజావాణి** ఎలాంటి ముందస్తు జీవో, విధివిధానాలు లేకుండానే ఉద్యోగుల మే నెల వేతనం నుండి 1.5% బేసిక్ పే కట్ చేయడం దుర్మార్గమని డిటిఎఫ్ మండల శాఖ మండిపడింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంగోత్ భద్రయ్య, రావుల ఉమాశంకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసుపత్రుల జాబితా, భార్యాభర్తల మినహాయింపులపై స్పష్టత ఇవ్వకుండా, రోజుకో సవరణతో ఆర్థిక శాఖ ఉద్యోగులను గందరగోళానికి గురిచేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ అప్రకటిత వేతన కోతను నిలిపివేసి, కట్ చేసిన మొత్తాన్ని తిరిగి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# లచ్చమ్మ మృతదేహానికి జక్కా అశోక్ నివాళి



**చెన్నారావుపేట మే 31ప్రజావాణి** మండల పరిధిలోని జల్లి గ్రామానికి చెందిన రాసమల్ల లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, ఉపసర్పంచ్ మెరుగు బాబు,బీఆర్ఎస్ నాయకులు గంధం భాస్కర్, మెరుగు సంపత్, కొర్ర మోహన్, సముద్రాల బిక్షపతి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# దంచి కొడుతున్న ఎండలు..వడదెబ్బ తగిలే ప్రమాదం

- చల్లని పానీయాల వైపు ప్రజల పరుగులు
- జాగ్రత్తగా ఉండాలంటూ అధికారుల సూచనలు
- నిర్మానుషంగా కనిపిస్తున్న రహదారులు







**అందోలు ప్రతినిధి, ప్రజావాణి:** ఎండలు దంచి కొడుతుండడంతో ప్రజలు ఉక్కబోత భరించలేక చల్లని పానీయాల వైపు పరుగులు తీస్తున్నారు. ఎక్కడ నీడ కనిపిస్తే అక్కడే సేద తీరుతున్నారు. భారత వాతావరణ శాఖ ప్రకారం, దేశంలోని అనేక ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు సంభవిస్తున్నాయి. రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల పాటు మధ్య, వాయువ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు వడగాలుల నుంచి తీవ్రమైన వడగాలుల పరిస్థితుల్లో కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ సహా తీరప్రాంత ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా వడగాలుల పరిస్థితులు నమోదయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయి. దీంతో ఎక్కువ ఎండ ఉన్న సమయంలో మజ్జిగ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు వాడడం వల్ల బాడీలో ఇమ్యూనిటీ పవర్ పెంచుతూ ఎండ దెబ్బ నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యాధికారులు సూచిస్తున్నారు.ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ప్రయాణిస్తే వడదెబ్బ తగిలే అవకాశాలు ఉండయని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నిరంతరం పెరుగుతున్నాయి. దీంతో పాటు రోజువారీ జీవితంలో వేడి కారణంగా ఎదురయ్యే అనేక ఇబ్బందులు కూడా పెరుగుతున్నాయి.ప్రజలంతా సాధ్యమైనన్ని ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రతిఒక్కరు తగినంత నీరు తాగాలి అలాగే ఇళ్ల నుంచి బయటకు వెళ్లేటప్పుడు వెంకట నీటిని తీసుకెళ్లాలి, వీలైతే దాహంతో ఉన్న ఎవరికైనా ఒక గ్లాసు నీరు ఇస్తే వారికి మేలు చేసినట్టు ఉంటుంది. ఎవరైనా తాగడానికి వీలుగా తమ ఇళ్ల, దుకాణాల బయట కుండల్లో నీళ్లు ఉంచే వారిని కూడా నేను ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, బయట పనిచేసేవారు తీవ్రమైన వేడికి ముఖ్యంగా గురయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ హెచ్చరిక సంకేతాలను ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని, అది త్వరగా ప్రమాదకరంగా మారవచ్చని వారు అన్నారు. వేడిమితో బాధపడుతున్న వారికి సహాయపడాలని, వారికి ఉపశమనం కలిగించేలా నీరు, ఓఆర్ఎస్ మొదలైనవి అందేలా చూడాలని కూడా కోరారు. "తల తిరగడం, వికారం లేదా తీవ్రమైన అలసట వంటి వడదెబ్బ లక్షణాల పట్ల జాగ్రత్తగా ఉండి మీ చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అనారోగ్యంగా, నీరసంగా అనిపిస్తే లేదా తలనొప్పి వస్తే, వారిని వెంటనే చల్లని, నీడ ఉన్న ప్రదేశానికి తరలించి సహాయపడావన్నారు. వడగాలుల సమయంలో వీలైనప్పుడల్లా వృద్ధులైన తల్లిదండ్రులు, తాతామామ్మలు, ప్రియమైన వారికి ఫోన్ చేసి వారి యోగక్షేమాలు తెలుసుకోవాలని ప్రధానమంత్రి పౌరులను కోరారు ఇటీవల కురిసిన వర్షంతో కొంతవరకు వాతావరణంలో చల్లదనం కనిపిస్తున్నప్పటికీ ఎండ తీవ్రత మాత్రం కొనసాగుతుందని చెప్పవచ్చు. మరికొన్ని రోజులు జాగ్రత్తలు పాటిస్తే ఎందువల్ల అందరం రక్షణ పొందవచ్చు.

# ప్రాణం తీసిన ఈత సరదా....

- ' మంజీరా నదిలో మునిగి ఒకరు మృతి




**ప్రజా వాణి మే 31(పల్కల్):** ఈత సరదా ఒక నిండు ప్రాణాన్ని బలి తీస్తుంది. తన స్నేహితులతో కలిసి మంజీరా నదిలో ఈత కొట్టేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు నదిలో మునిగి చనిపోయిన సంఘటన ఆదివారం పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై విశ్వజన్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతుని భార్య శోభ కథనం ప్రకారం తన భర్త సాయిలు (24) ఉదయం 11 గంటలకు తన కొడుకు సుశాంత్ తో కలిసి గ్రామ సమీపంలో ఉన్న మంజీరా నది వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తంత భర్తతో పాటు మరో ఆరు మంది ఈతకు వెళ్లగా వారికి ఈత రాకపోవడంతో ఒడ్డుపై కూర్చున్న మండల తన భర్త మంజీరా నదిలోకి దిగినట్లు స్థానికులు తెలిపారు. తన భర్త కూడా ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చనిపోయాడని మృతుని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ మేరకు శివపంచామని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వైద్య విద్యలో పాపయ్యపేట యువకుడి ఘనవిజయం



**చెన్నారావుపేట మే 31 ప్రజావాణి** చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన నాంపల్లి శ్రీకాంత్ వైద్య విద్యలో ఘనవిజయం సాధించారు. కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో 2021 బ్యాచ్‌కు చెందిన శ్రీకాంత్.. ఎంబీబీఎస్ (వీదీదీూ) ఫైనల్ ఇయర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి డాక్టర్‌గా పట్టా పొందారు. అహర్నిశలు కష్టపడి చదివి, మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాంత్ సాధించిన ఈ గొప్ప విజయంపై ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్





**మేడిపల్లి మే 31( మన ప్రజావాణి)** నిరుపేదల ఇంటి కల ఇందిరమ్మ ఇళ్లతో సకారం అవుతోందని మాజీ కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్ పేర్కొన్నారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ నగర్ ఫేస్ టు లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్ పాల్గొని లబ్దిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోకుండా నిజం కావాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, రాహుల్, కాలనీ అధ్యక్షుడు దామెర నరేష్,సత్యం,పృథ్వి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక





**మన ప్రజావాణి , మందమర్రి:- మే 31 :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగులను ఎన్నుకోవడం జరిగిందని సింగరేణి ఏరియా యాజమాన్యం ఆదివారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూన్ 2న ఏరియాలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా సింగరేణి అభివృద్ధిలో, ఉత్పత్తి సాధనలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈఏడాది ఏరియా నుండి ఇద్దరు ప్రతిభావంతులైన ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యారన్నారు. కార్పొరేట్ స్థాయి ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఏరియాలోని కేకే ఓసిపి లో ఈ అండ్ ఎం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న డి సంతోష్ కుమార్ ఎంపికయ్యారు. సింగరేణి సంస్థకు అందించిన విశేష సేవలకు గాను ఆయనకు ఈ ఘన సన్మానం దక్కుతుందని తెలిపారు. అదేవిధంగా ఏరియా స్థాయి ద్వితీయ ఉత్తమ ఉద్యోగిగా ఏరియాలోని కాసీపేట 2 గనిలో ఎస్డిఎల్/ఎల్హెచ్డి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న బి రాజ్ కుమార్ ఎంపికైయ్యారు. గనిలో రాజ్ కుమార్ చూపిన ప్రభుత్వ ప్రతిభ, నిబద్ధతను గుర్తిస్తూ, ఆయనకు అవార్డు అందజేయనున్నారు. జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏరియా ఉన్నతాధికారుల సమక్షంలో వీరికి పురస్కారాలు అందజేస, ఘనంగా సన్మానించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు తోటి ఉద్యోగులు, అధికారులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## గురుకుల స్టేట్ టాపర్ 'అస్మా బేగంD/o ఖాదర్ 'ను సన్మానించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 31:**దామరాచర్ల మండలం తెలంగాణ గురుకుల కళాశాల ఫలితాల్లో రాష్ట్రస్థాయి లో అత్యుత్తమ మార్కులు సాధించి, స్టేట్ టాపర్‌గా నిలిచిన దామరచర్ల మండలానికి చెందిన అస్మా బేగంను తెలంగాణ శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) శంకర్ నాయక్ ఘనంగా సన్మానించారు .దామరచర్ల మండలానికి చెందిన ఖాదర్ కుమార్తె అయిన అస్మా బేగం, నల్గొండ జిల్లా గురుకుల కళాశాల లో చదువుకుంటూ కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలోనే అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ విద్యార్థిని నివాసానికి వెళ్లి ఆమెను, ఆమె తల్లిదండ్రులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అస్మా బేగంకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ...దామరాచర్ల మండలం నుండి వచ్చి, గురుకుల విద్యాలయంలో చదువుకుంటూ రాష్ట్ర స్థాయిలోనే టాపర్‌గా నిలవడం దామరచర్ల మండలానికి, అలాగే నల్గొండ జిల్లాకే గర్వకారణం. కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని అస్మా బేగం నిరూపించింది. పేదరికంలో ఉన్నా పిల్లలను ఉన్నతంగా చదివించిన తల్లిదండ్రులు ఖాదర్ దంపతులను అభినందిస్తున్నాను. భవిష్యత్తులో అస్మా బేగం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి, దానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది."ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు గురుకుల కళాశాల సిబ్బంది, విద్యార్థిని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొని అస్మా బేగంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకృతి ఒడిలో పూసిన ఎర్రటి మందారం

**సిద్దిపేట జిల్లా.రాయపోల్. మే. 31.( ప్రజావాణి):**

పొద్దుపొద్దున్నే
సూర్యుడు బంగారు కిరణాలను భూమిపై చల్లుతున్న వేళ...
మందారం చెట్టు కింద
మట్టి నేలపై నిశ్శబ్దంగా కూర్చుని
చేతిలో ఒక ఎర్రటి మందారం పువ్వు పట్టుకుని
ఆ పువ్వుని చూస్తుంటే...
మనసు మొత్తం ప్రేమగా మారిపోతుంది...
ఆ క్షణం...
మాటల్లో చెప్పలేని అనుభూతి...
గాలి కూడా నెమ్మదిగా వచ్చి
మనసును హత్తుకుంటుంది...
మట్టి వాసన గుండెల్లోకి చేరి
చిన్నప్పటి జ్ఞాపకాలను మెల్లగా మేల్కొలుపుతుంది...
చేతిలోని మందారం పువ్వు...
అది కేవలం పువ్వు కాదు,
ప్రకృతి నవ్వినప్పుడు పుట్టిన
ఎర్రటి హృదయం...
ఆ రేకులపై పడిన సూర్యకిరణాలు
బంగారు వెలుగులా మెరవడం చూస్తే
ఆకాశమే ప్రేమగా భూమిని ముద్దాడినట్టుంటుంది...
మందారం చెట్టు ఎంత గొప్పదో తెలుసా...?
తన దగ్గరికి వచ్చిన ప్రతి మనిషికి
నీడను ఇస్తుంది...
ప్రశాంతతను ఇస్తుంది...
ఎటువంటి ఆశ లేకుండా
పూలను పంచుతుంది...
మనుషులు ప్రేమను మాటల్లో వెతుకుతుంటే
ప్రకృతి మాత్రం



ఒక్క మందారం పువ్వుతోనే
ప్రేమ అర్థం చెబుతుంది...
ఆ చెట్టు కొమ్మలపై ఊగే ప్రతి పువ్వు
"జీవితం ఇంకా అందంగానే ఉంది" అని చెబుతుంది...
పక్షుల కిలకిలారావాలు
మనసులోని బాధలను తీసుకెళ్తాయి...
ఆ ఉదయ గాలి
గుండెలో కొత్త ఆశను నాటుతుంది...
మట్టి నేలపై కూర్చుని
ఆ పువ్వుని చూస్తుంటే
కాలమే ఆగిపోయినట్టుంటుంది...
మనసులోని అలజడి నిశ్శబ్దమై
ప్రకృతి మాత్రమే మాట్లాడుతున్నట్టుంటుంది...
ప్రకృతి ఇచ్చే పువ్వులు
కేవలం అందం కోసం కాదు...
అలసిపోయిన మనసులకు
ప్రేమను నేర్పించడానికి...
గాయపడిన హృదయాలకు
ఓదార్పు ఇవ్వడానికి...
అందుకే
మందారం చెట్టు కింద



చేతిలో ఒక పువ్వుతో కూర్చుంటే చాలు...
ప్రపంచం మొత్తం దూరమై
మనసు ప్రకృతి ఒడిలో చిన్నపిల్లలా నిద్రపోతుంది...
ఆ అనుభూతి...
చెప్పలేనిది...
కానీ గుండెల్లో జీవితాంతం నిలిచిపోయే
అందమైన ప్రేమ జ్ఞాపకం...
మహమ్మద్ సుల్తాన ఉమర్ సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఢ
సామాజిక ప్రజా సేవకురాలు,
డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పురస్కార్ అవార్డు గ్రహీత.

# ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని సేవా కార్యక్రమాలు

- కాంగ్రెస్ నేత, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్



**మన ప్రజావాణి, మందమర్రి:- మే 31:**పేద ప్రజల సేవ చేయడమే తన ముఖ్య ఉద్దేశ్యమని, ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో సదానందం యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాకా వెంకటస్వామి - కళావత్తమ్మ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న చలివేంద్రం, ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ, ప్రతి ఆదివారం పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి రెండు నెలలు పూర్తయిన సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందం యాదవ్ మాట్లాడుతూ, స్వర్గీయ కాకా వెంకటస్వామి - కళావతమ్మ పేర్లతో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ప్రతిరోజు మంచినీటి పంపిణీ, ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ, ప్రతి ఆదివారం పెరుగన్నం పంపిణీ కార్యక్రమం నిరంతరంగా నిర్వహిస్తున్నామని, జూన్ నెలాఖరు వరకు ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. కాకా వెంకటస్వామి - కళావతమ్మ ల సేవాస్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల మధ్య ఉండి,వారి అవసరాలకు తోడ్పడటం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణకై బిఎంఎస్ నిరంతర పోరాటం

- కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి
- బిఎంఎస్ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయండి





**మన ప్రజావాణి, మందమర్రి:- మే 31 :**సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కోసం బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘ్ నిరంతరం పోరాడుతుందని,బిఎంఎస్ అనుబంధ అఖిల భారతీయ ఖదన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మంద రమాకాంత్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు తెలిపారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ బాడీ సమావేశం ఆదివారం జిల్లాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్లో నిర్వహించారు. ఈ సమావేశాన్ని పర్యవేక్షకులుగా ఏబికేఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మంద రమాకాంత్, ముఖ్య అతిథిగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమాకాంత్, సత్తయ్య లు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జూన్ 7న భూపాలపల్లిలో జరగనున్న 29వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మికులకు అలవెన్సులపై ఆదాయపు పన్ను రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బొగ్గు గని కార్మికుల 12వ వేజ్ బోర్డు అమలుకు బీఎంఎస్ ప్రత్యేక కృషి చేస్తోందని, జూలై 1 నుంచి కొత్త వేజ్ బోర్డు అమల్లోకి రానున్న నేపథ్యంలో కోల్ ఇండియా యాజమాన్యం వెంటనే జేబిసిసిఐ కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించేందుకు మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తామని, కొత్త బొగ్గు గనుల ప్రారంభానికి ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. గతంలో అమలులో ఉన్న కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని కోరారు. అనంతరం బిఎంఎస్ యూనియన్ 2026-28 కాలానికి శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ప్రకటించారు. మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడిగా గుర్రం ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా చెట్టి వీరన్న, కోశాధికారిగా కిషన్ లు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాస రాజు, నాయకులు ఐలవేణి శ్రీనివాస్, మంద రజినీకాంత్, కాశెట్టి నాగేశ్వరరావు, సీహెచ్ శ్రీనివాస్, మంద కిషోర్, జి అనిల్ కుమార్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత:

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , మే 31:**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ-2 సమావేశానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సమావేశంలో పాల్గొని సంస్థాగత బలోపేతం, ఓటరు జాబితాల పరిశీలన, బూత్ స్థాయి కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, దేశంలో ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే విధంగా బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో ఎన్నికల కమిషన్‌ను ముందుంచి కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రాంతీయ పార్టీలకు బలంగా ఉన్న నియోజకవర్గాల్లో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఏ బూత్‌లో ఏ పార్టీకి ఎక్కువ మద్దతు ఉందో గుర్తించి అక్కడి ఓటర్లను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా "ఓటు చోరీ" అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని, ఇప్పుడు దేశ ప్రజలు కూడా అదే విషయాన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును దూరం చేసే ప్రయత్నాలను ప్రజాస్వామ్య శక్తులు కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి బీఎల్ఏ అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేస్తూ ప్రతి బూత్‌లో ఓటు హక్కును పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. దేశంలో నీట్ పరీక్షల నిర్వహణపై కూడా ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. విద్య, ఉపాధి అవకాశాల విషయంలో యువతకు భరోసా కల్పించే దిశగా కేంద్రం పనిచేయాలని కోరారు. తెలంగాణ రాజకీయాలపై స్పందిస్తూ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. యువతను రెచ్చగొట్టి కేసుల్లో ఇరికించే రాజకీయాలు మంచివి కావని, యువత చదువు, ఉపాధి, భవిష్యత్తుపై దృష్టి పెట్టేలా రాజకీయాలు ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఏర్పాటు, ప్రజా సమస్యలపై స్పందన, రాబోయే రాజకీయ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బోయకొండపై పౌర్ణమి సందర్భంగా చండి హోమం ప్రత్యేక పూజలు

**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 31:**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహించే ఈ చండీ హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు.ఆలయ యాగశాలలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈవో, ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో హోమ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. గణపతి పూజతో ప్రారంభమైన హోమం వివిధ వైదిక క్రతువుల అనంతరం పూర్ణాహుతితో ముగిసింది. హోమం జరుగుతున్న సమయంలో ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. ఆదివారం కావడంతో పాటు పౌర్ణమి సందర్భంగా భక్తులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, అర్చకులు,



సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, ప్రతి పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హోమంలో పాల్గొనడం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతతో పాటు అమ్మవారి విశేష కటాక్షం లభిస్తుందని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బీరయ్య - కామరాది కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు



**మన ప్రజావాణి, మందమర్రి రూరల్:- మే 31** :మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో గ్రామ ఆచారంలో భాగంగా నిర్వహిస్తున్న బీరయ్య - కామరాది కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వాలు నల్లాల ఓదెలు హాజరై, కార్యక్రమంలో పాలుపంచుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ, ఎర్రగుంటపల్లి గ్రామ అభివృద్ధికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ ప్రజలు, నియోజకవర్గ శ్రేయోభిలాషుల ప్రోత్సాహం వలన తాను నేడు మహోన్నతమైన స్థాయిలో ఉన్నానని, ప్రజలందరికీ సేవకై ఎల్లవేళల కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంత, పరిసర ప్రాంతాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీఎస్సీ మోసాలపై నిరసన గళం. జూన్ 1న 'చలో కలెక్టరేట్'కు మిద్దింటి కిషోర్ పిలుపు

**మన ప్రజావాణి మదనపల్లి, మే 31** రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులను డీఎస్సీ పేరుతో మోసం చేసి, నియామక ప్రక్రియను అవినీతి అక్రమాల మయంగా మార్చిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం మదనపల్లి కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు పిలుపునిచ్చారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆదేశాల మేరకు ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు నిరుద్యోగులకు భారీ హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. డీఎస్సీ నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ వ్యవహారంలో జరిగిన అవినీతి, అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ఆశలను అణగదొక్కుతూ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, దీనిపై యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ఏకమై గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు మదనపల్లి కలెక్టరేట్ వద్ద జరిగే ఈ నిరసన కార్యక్రమానికి జిల్లాలోని యువజన విభాగ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మిద్దింటి కిషోర్ కోరారు.




# కొత్తనందికొండ గ్రామానికి గర్వకారణం ఆర్మీ ఉద్యోగాలు సాధించిన ముగ్గురు యువకులకు ఘన సన్మానం

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 31:**అడవిదేవులపల్లి మండలం కొత్తనందికొండ గ్రామ యువకులు దేశసేవలో భాగస్వాములు కావడానికి భారత సైన్యంలో (ఇండియన్ ఆర్మీ) ఉద్యోగాలు సాధించి కొత్తనందికొండ గ్రామానికి తీరని కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. గ్రామానికి చెందిన బోడుపల్లి ఆనంద్, రామావత్ మధు, రామావత్ మహేందర్ కఠిన శ్రమ, పట్టుదలతో ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కొత్తనందికొండ గ్రామ బిఆర్ఎస్ (దీ=ూ) పార్టీ అధ్యక్షులు కాటం మల్లికార్జున, మధు రాథోడ్ ఆధ్వర్యంలో గ్రామంలో యువకులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్మీకి ఎంపికైన ముగ్గురు యువకులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కాటం మల్లికార్జున మాట్లాడుతూ...

ఒకే గ్రామం నుండి ముగ్గురు యువకులు ఒకేసారి ఇండియన్ ఆర్మీకి ఎంపిక కావడం కొత్తనందికొండ గ్రామానికి ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఎంతోమంది యువకులకు వీరు



స్ఫూర్తిగా నిలుస్తారని, క్రమశిక్షణ, దేశభక్తితో ముందడుగు వేసి ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని అన్నారు.

మధు రాథోడ్ మాట్లాడుతూ...కష్టపడే తత్వం ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ఈ ముగ్గురు యువకులు నిరూపించారని చెప్పారు. దేశ సరిహద్దుల్లో సేవలు అందించేందుకు సిద్ధమైన ఈ



వీరులను అభినందించడం గ్రామస్తులందరి బాధ్యతని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ , యువకులు రామావత్ రవి' మాత్య సూక్కో' హతి 'పర్య 'ముని 'రమేష్' వాసు' నమ రావి , ఆర్మీ ఉద్యోగాలు సాధించిన యువకుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. యువకులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

## న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షునిగా దేశపాక నర్సింహ్మ,ప్రధాన కార్యదర్శి మల్యాల సోమరాజు



**మేడిపల్లి మే 31 ( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా దేశపాక నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి మల్యాల సోమరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం కాలనీ కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీకి ఎన్నికలు జరిగాయి.న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా దేశపాక నర్సింహ్మ,ప్రధాన కార్యదర్శి మల్యాల సోమరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ..కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్తశుద్ధితో పనిచేస్తానని,రాగద్వేషాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయి సమస్యలను పరిష్కరించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ముఖ్యులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జులపల్లి గ్రామ పంచాయతీలో ఎస్సీ ఉద్యోగిపై కుల దూషణలు, దాడి చేసిన ఉపసర్పంచ్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి:

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కళ్ళేపెల్లి అశోక్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 31:**జులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న ఎస్సీ (మాల) సామాజిక వర్గానికి చెందిన అనంతుల లచ్చయ్యపై ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ కుల దూషణలు చేయడంతో పాటు భౌతిక దాడికి పాల్పడిన ఘటనను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి అశోక్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీకి సంబంధించిన ఫైళ్లు, బిల్లులపై సంతకాలు చేసినప్పటికీ ఉద్దేశపూర్వకంగా ఓటీపీ ఇవ్వకుండా గత మూడు నెలలుగా కార్యాలయ పనులను ఉపసర్పంచ్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు.మే 30న గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్పంచ్



పాటకుల అనూష, కార్యదర్శి అనంతుల లచ్చయ్య సమక్షంలో ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ కులం పేరుతో అవమానకర వ్యాఖ్యలు చేశారని తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దౌర్జన్యానికి పాల్పడి, చొక్కా చింపివేయడంతో పాటు తోసివేసి భౌతిక దాడి చేసినట్లు పేర్కొన్నారు.ఈ ఘటన కేవలం ఒక ప్రభుత్వ ఉద్యోగిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, ఎస్సీ సమాజ గౌరవాన్ని అవమానించే చర్యగా భావిస్తున్నామని అశోక్ అన్నారు. విధి నిర్వహణకు ఆటంకం కలిగించడం, కుల దూషణలకు పాల్పడడం వంటి చర్యలపై వెంటనే ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద కేసు నమోదు చేసి, ఉపసర్పంచ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే బాధిత కార్యదర్శికి పూర్తి రక్షణ కల్పించి, ఆయన విధులను నిర్భయంగా నిర్వహించేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ఘటనపై తక్షణ న్యాయం జరగకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కంటి శస్త్రచికిత్స చేయించుకున్న బీఆర్ఎస్ నాయకుడు కాశిపాక వాసును పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 31:**పెద్దపల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాశిపాక వాసు ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కాశిపాక వాసు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న దాసరి మనోహర్ రెడ్డి, ఆయన త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, పార్టీ నాయకులు సరేష్ బాబు, పల్లె మధు, బాలసాని శ్రీనివాస్, ఖాదర్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కాపీ వార్తాపత్రికల్లో ప్రచురించే శైలిలో సంక్షిప్తంగా, ప్రొఫెషనల్‌గా రూపొందించబడింది.

## టైమింగ్ బోర్డులకే పరిమితమైన ఆర్టీసీ సమయపాలన..!

- నిమిషాల్లో మూడు బస్సులు.. షాద్‌నగర్--చేవెళ్ల రూట్‌లో ప్రయాణికుల అవస్థలు



**షాబాద్//, మే 31 ( ప్రజావాణి):**ప్రజలకు సమయానికి రవాణా సేవలు అందించాల్సిన ఆర్టీసీ యంత్రాంగం షాద్‌నగర్--చేవెళ్ల రూట్‌లో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్ణీత సమయాలకు బస్సులు నడవకపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్టాప్‌ల వద్ద నిరీక్షించాల్సి వస్తోంది. అయితే చాలా సేపు బస్సు కనిపించకపోయినా, ఒక్కసారిగా రెండు, మూడు బస్సులు వరుసగా రావడం ఆర్టీసీ సమయపాలనకు అద్దం పడుతోంది. ప్రతిరోజూ ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, కూలీలు ఈ రూట్‌లో ప్రయాణిస్తుంటారు. బస్సులు ఆలస్యంగా రావడం వల్ల ఉద్యోగాలకు ఆలస్యమవడం, విద్యార్థులు తరగతులు కోల్పోవడం, ప్రయాణికుల పనులు వాయిదా పడడం నిత్యకృత్యంగా మారింది. టైమింగ్ బోర్డులపై ఒక సమయం, రోడ్డుపై మరో సమయం కనిపిస్తోందని ప్రయాణికులు మండిపడుతున్నారు.ఒకే రూట్‌లో ఒకేసారి మూడు బస్సులు నడపడం వల్ల ఆర్టీసీకి ఉపయోగం ఉండొచ్చు కానీ ప్రయాణికులకు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధ్య మధ్యలో గంటలపాటు బస్సు లేక ఇబ్బందులు పడాల్సి వస్తే, వరుసగా మూడు బస్సులు వచ్చినా ప్రయాణికుల సమస్య తీరదని అంటున్నారు.సమయపాలనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, బస్సుల రాకపోకలను క్రమబద్ధీకరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజా రవాణాపై విశ్వాసం మరింత దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

## 11 కేవీ విద్యుత్ లైన్‌ను తాకిన టిప్పర్.. ఇటుక బట్టీలో భారీ అగ్నిప్రమాదం

- మంటల్లో పూర్తిగా దగ్ధమైన టిప్పర్ వాహనం
- రంగాపూర్ గ్రామంలో ఘటన.. తప్పిన ప్రాణాపాయం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 31:**పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలోని ఓ ఇటుక బట్టీలో ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మట్టి లోడుతో వెళ్తున్న టిప్పర్ వాహనం ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ లైన్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి టిప్పర్ పూర్తిగా దగ్ధమైంది.స్థానికుల కథనం ప్రకారం, ఇటుక బట్టీ వద్ద మట్టి తరలిస్తున్న టిప్పర్ వాహనం లోడుతో వెళ్తుండగా విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ సంభవించి భారీ మంటలు ఎగిసిపడ్డాయి. క్షణాల్లోనే మంటలు టిప్పర్‌ను చుట్టుముట్టడంతో వాహనం పూర్తిగా అగ్నికి ఆహుతైంది.ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో మరింత ప్రమాదం తప్పింది.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చినప్పటికీ, టిప్పర్ వాహనం పూర్తిగా కాలిపోవడంతో భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి గల పూర్తి కారణాలు, నష్టం వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఫోటో క్యాప్షన్: రంగాపూర్ గ్రామంలోని ఇటుక బట్టీలో 11 కేవీ విద్యుత్ లైన్‌ను తాకి మంటల్లో దగ్ధమైన టిప్పర్ వాహనం.

## మంత్రులకు సర్పంచుల సన్మానం.

**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంథని లో ఈరోజు మంథని నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి శ్రీధర్ బాబుకు మంథని మండలం సర్పంచులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ప్రజల సంక్షేమం గ్రామీణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రులకు హృదయపూర్వక అభినందనలు మంచి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని సర్పంచులు అన్నారు



# రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

- సర్పంచ్ తాడిశెట్టి చామంతి శ్రీకాంత్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , మే 31:** రాఘవపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్, ఉపసర్పంచ్ కొడపత్రి వినోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ వార్తకు పత్రికా శైలిలో ఆకర్షణీయమైన శీర్షిక, ఉపశీర్షికలతో కూడిన రూపాన్ని అందించాను.

# నిప్పుపెట్టారనే అనుమానంతో దాడి.. ఐదుగురిపై కేసు నమోదు

**చెన్నారావుపేట మే 31 ప్రజావాణి :** మండలం పరిధిలోని లింగాపురం మేగ్యా తండాలో ఈ నెల 29న విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుగులోతు రాజేందర్ గడ్డివాము కాలిపోయింది. పక్క ఇంటి అతనే నిప్పు పెట్టారని అనుమానిస్తూ రాజేందర్‌తో పాటు మరో నలుగురు కలిసి పక్క ఇంటి అజ్మీరా శ్రీను, అతని భార్య స్వాతిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వారిని పరామర్శించేందుకు వచ్చిన బంధువులు రాజేశ్వరి, భుక్యా సాయి, వాంకుడోత్ అజయ్ లపై కూడా అదే రోజు రాత్రి మళ్లీ దాడికి తెగబడ్డారు. ఇందులో భుక్యా సాయిని విద్యుత్ స్తంభానికి కట్టేసి, రాళ్లు, కర్రలతో కొట్టినట్లు బాధితుడు శ్రీను ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐదుగురు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

# ఫామ్‌హౌస్‌లో హుక్కా పార్టీ భగ్నం

- సోలిపేట్‌లో పోలీసుల ఆకస్మిక దాడి.. హుక్కా సామగ్రి స్వాధీనం





**షాబాద్,// మే 31 (ప్రజావాణి):** ఫామ్‌హౌస్‌లను వినోద కేంద్రాలుగా మార్చి చట్టాలకు తూట్లు పొడుస్తున్న వారిపై షాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోలిపేట్ గ్రామ పరిధిలోని టెర్రా స్కై ఫామ్‌హౌస్‌లో అనుమతులు లేకుండా హుక్కా పార్టీ నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు శనివారం రాత్రి ఆకస్మికంగా దాడి నిర్వహించారు. పోలీసుల తనిఖీల్లో అక్కడ పలువురు హుక్కా సేవిస్తూ పార్టీ చేసుకుంటున్నట్లు గుర్తించారు. పార్టీ నిర్వాహకుడు వడ్ల మహేందర్ చారి, వాచ్ మెన్ సతీష్ లను ప్రశ్నించగా సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదని తేలింది. దీంతో హుక్కా పార్టీ నిర్వహణపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఘటన స్థలం నుంచి నాలుగు చిన్న హుక్కా పాట్లు, ఒక పెద్ద హుక్కా పాట్, ఐదు హుక్కా పైపులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫామ్‌హౌస్‌ల ముసుగులో జరుగుతున్న చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు హెచ్చరించారు.

# చలో కలెక్టరేట్ యాత్రను విజయవంతం చేయాలి

- షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు



**షాద్ నగర్ ప్రజావాణి మే 31 :** సిద్దాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ జూన్ 1వ తేదీన నిర్వహించనున్న "చలో కలెక్టరేట్" యాత్రను విజయవంతం చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల సంక్షేమం కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో పార్టీలకతీతంగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సిద్దాపూర్ గ్రామ హనుమాన్ దేవాలయం వద్ద ఉదయం 7:30 గంటలకు ప్రారంభమయ్యే యాత్ర రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగుతుందని తెలిపారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం పూర్తిగా ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై యాత్రను విజయవంతం చేయాలని అంజయ్య యాదవ్ కోరారు....

# పల్లకీ ఉత్సవం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 31 (ప్రజావాణి )** లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (31.05.2026) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడతాయి. చివరకు పల్లకీ ఉత్సవం నిర్వహించబడుతుంది.

# మహమ్మద్ జావిద్ఆకాల మరణం మన అందరికీ తీరని లోటు....

- మహమ్మద్ జావిద్ సంతాప సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు...





**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి మే 31:** ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్ నందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ సంతాప సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ప్రియ మిత్రుడు మహమ్మద్ జావిద్ ఆకాల మరణం మన అందరికీ తీరని లోటని పేర్కొన్నారు.. ఈరోజు చాలా బాధాకరం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు అనేక కష్టనష్టాలను భరిస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటు, పార్టీకి అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.. సామాన్య కుటుంబంలో జన్మించి యన్.యస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఖమ్మం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేసి, కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన జావిద్ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి రోజులు వచ్చాయని అనుకున్న తరుణంలో మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని భావిస్తూ, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేలలా అండగా ఉంటుందని అన్నారు.. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ముస్తఫా, మూడుమూంతల గంగారాజు, కేతినేని వేణు తదితరులు పాల్గొన్నారు..

# రానున్న స్థానిక ఎన్నికల సంస్థల (ఎంపీటీసీ జెడ్పీటీసీ బీఎస్పీపార్టీ జెండా ఎగరడం కాయం

- బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం
- హుజురాబాద్‌లో బీఎస్పీ నియోజకవర్గ సమావేశం బూత్ కమిటీల బలోపేతానికి పిలుపు





**జమ్మికుంట మే 31 (ప్రజావాణి)** బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోఘనంగానిర్వహించారుహుజురాబాద్ బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర నాయకులు దొడ్డె సమ్మయ్య హాజరయ్యారుఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దొడ్డె సమ్మయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల (ఎంపీటీసీ, జెడ్పీటీసీ) ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు నియోజకవర్గ వ్యాప్తంగా సెక్టార్ కమిటీలు, బూత్ కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు నాయకులందరూ సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ గ్రామాన గడపగడపకు బీఎస్పీ సిద్ధాంతాలను తీసుకెళ్లి పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శ్రేణులు కదలాలని ఆయనవిజ్ఞప్తిచేశారుఈ నియోజకవర్గ స్థాయి సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్‌లు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), వేల్పుల మల్లేష్, మారముల్ల సాంబయ్య, రాచపల్లి రమేష్, గరిగే చంద్రయ్య, రామ్ శ్రీనివాస్, మొలుగూరి శ్రీనివాస్, బీసీ విభాగం నాయకులు మామిండ్ల మల్లయ్య, దాసరపు ప్రవీణ్, అంబాల అంజి, కోరి రంజిత్, మడిపల్లి చక్రపాణి, హుజురాబాద్ నియోజకవర్గం సోషల్ మీడియా/మీడియా ఇంచార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనము

- ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు




**జమ్మికుంట మే 31 (ప్రజావాణి )** జమ్మికుంట పట్టణంలోని విద్యోదయపాఠశాలలో 2000 -2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక శంకరానందన్ గార్డెన్ లో అపూర్వ సమ్మేళనము నిర్వహించారు పదవ తరగతి గదులలో చేసినటువంటి చిలిపి చేష్టలుఅల్లరి పనులు ఉపాధ్యాయులు బోధించినటువంటి విషయాలను వారు గుర్తు చేసుకున్నారు విద్యార్థుల వేషధార ణతో పాఠశాలకు లేటుగా రావడం విద్యార్థిని ప్రశ్నలు అడగడం ఉపాధ్యాయులు దండించిన తీరు కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు తాము చదువు చెప్పిన విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నతులుగా ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారుఇప్పుడున్న స్థాయి కంటే వారి వారి రంగాలలో ఇంకా ఎదగాలని వారుఆకాంక్షించారు. ఈ సందర్భంగా తమకు విద్య బుద్ధులునేర్పించిన ఉపాధ్యాయులను పూలమాలలతో ఘనంగా స్వాగతంపలికారు ఉపాధ్యాయులను శాలువలతో ఘనంగాసన్మానించారుఅనంతరం విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ యెబూషి ఆర్యన్ కౌశిక్, ప్రధానోపాధ్యాయులు యెబూషి శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపల్ ఏ బూషి శ్రీనివాస్ మిడిదొడ్డి సమ్మయ్య మర్రి అవినాష్ వెంకటేశ్వర్లు మిల్కూరి లక్మి నారాయణ రామూర్తి చంద్రమౌళి మధుసూదన్ రాజశేఖర్.పూర్వ విద్యార్థులు డాక్టర్ ఊడుగుల సురేష్ బిట్లరమేష్.శీలం మమతపోనగంటి రవికుమార్ భవాని ఆకులసతీష్ జి శ్రీనివాస్ మంజుల రమేష్ పోనగంటి సతీష్ కిషన్ మహిపాల్ రాములు స్వప్న, సుప్రజ శైలజ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి..

- పాత్లావత్ గట్యా నాయక్ బహుజన్ ముక్తి పార్టీ





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,మే31:** పరిగి నియోజకవర్గం లో బీఎంపీ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్ పార్టీ భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు ములనివాసి నాయక్ వామన్ మేశ్రం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా దేదక్క బండ్లు తోపోదు కార్యక్రమం బస్టాండ్ దగ్గర పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిత్యవసర సరకుల రేట్లు వెంటనే తగ్గించాలని,సామాన్య ప్రజలపై పెద్ద ఎత్తున భారం పడుతున్నది ధరలు పెంచడం ద్వారా తక్షణమే డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించలని అన్నారు ఈ ధర్నా కార్యక్రమం కు సామజిక ప్రజా సంఘాలు,వివిధ పార్టీలు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక బిఆర్ఎస్ పార్టీ, మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్,తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న మాదిగ,బి ఆర్ ఎస్ పరిగి నియోజక యూవ నాయకులు మంచన్ పల్లి ఆనంద్,ఎల్ హెచ్ పి ఎస్ కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్,బీఎంపీ పార్టీ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్,ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్,అమర్ సింగ్,తదితరులు పాల్గొన్నారు

# సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 31 (ప్రజావాణి)** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (31.05.2026) శ్రీ నృత్యాలయ కూచిపూడి డాన్సు అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, శివ శివ శంకరా, శివపంచాక్షరి, భో...శంభో, అర్ధనారీశ్వరస్తుతి, శివతాండవం తదితర గీతాలకు స్నేహ,అలేఖ్య, కృష్ణ, హర్షిత, వైష్ణవి, శివాని, వింధ్య, దీపిక, దివ్య, సహస్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఈ ఏడాది చివర్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు - సీఎంసీ, ఎంఎంసీలకు విడిగా ఆ తర్వాత!




**హైదరాబాద్:** రాజధాని మహా నగరం హైదరాబాద్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో తొలుత జీహె చ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్)కే ఎన్నికలు జరగబోతున్నాయి. నవంబరులో ఎన్నికలు నిర్వహించాలని సంబ ంధిత అధికారులు ప్రాథమికంగా నిర్ణయిం చారు. సర్ (పేరుతో జరగనున్న ఓటరు సవరణ కార్యక్రమం అక్టోబరు రెండో వారంతో ముగియనుంది. దీంతో ఆ ఓటరు జాబితా ఆధారంగా అదే నెలలో కొత్తగా ఏర్పడిన డివిజన్లకు పోలింగ్ సెంటర్లను నిర్ణయిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వే రిపోర్టుల ఆధారంగా డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. ఆ రెండు ప్రక్రియలు పూర్తవగానే నవంబరులో ఎన్నికల ప్రకటన జారీ అవుతుందని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. తొలుత ఒక్కదానికే ఎందుకంటే : మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో మొదట జీహెచ్ఎంసీకి మాత్రమే ఎన్నికలు నిర్వహించడానికి రెండు కారణాలున్నట్లు నిపుణులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఔటర్ రింగ్? రోడ్డు పరిధిలోని 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసి మూడు కార్పొరేషన్లుగా ఫిబ్రవరిలో పునర్విభజించింది. ఫిబ్రవరి 10, 2026న జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు పూర్తవగా ఫిబ్రవరి 11, 2026న జీహెచ్ఎంసీ పునర్విభజనలో భాగంగా కొత్తగా ఎంఎంసీ (మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్), సీఎంసీ (సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) ఏర్పాటయ్యాయి. మూడు కార్పొరేషన్లకూ జీహెచ్ఎంసీ చట్టమే వర్తిస్తుంది. ఆ చట్టం ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి గడువు పూర్తయిన ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహిం చాల్సి ఉంటుంది. 150 డివిజ న్లలో ఓ పార్టీ పైచేయి : ఈ నిబ ంధన గతంలో ఎన్నికలు జరిగిన ఒక్క జీహెచ్ఎంసీకి మాత్రమే వర్తిస్తుంది. పునర్విభజనతో బాహ్య వలయ రహదారి పరిధిలో స్థానిక సంస్థల రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. దాదాపు 28 అసెంబ్లీ నియోజకవ ర్గాలున్న మూడు కార్పొరేషన్ల పరిధిలో ఏ కార్పొరేషన్‌ను ఏ పార్టీ కైవసం చేసుకుంటుందనే అంచనాలపై రాజకీయ వర్గాల్లో తీవ్రమైన ఆందోళన నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రకారం జీహెచ్ఎంసీలోని 150 డివిజన్లలో 60 నుంచి 70 స్థానాలు ఓ ప్రముఖ పార్టీకి దక్కే అవకాశం ఉంది. మిగిలిన స్థానాల్లో పూర్తిగా త్రిముఖ పోటీ ఉంటుందని అంచనాకు వస్తున్నారు. ప్రజాభిప్రాయాన్ని విశ్లేషించుకుని సీఎంసీ, ఎంఎంసీలకు ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. శివారు లో గందరగోళం : పాత జీహెచ్ఎంసీలోని కొంత భాగం మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లకు బదలాయింపు అయింది. శంషాబాద్ నుంచి ఆదిభట్ల వరకు ఉన్న పలు స్థానిక సంస్థలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్? కార్పొరేషన్‌లో కలిశాయి. దాంతో గ్రేటర్ ఎన్నికల్లో ఆయా స్థానిక సంస్థల పరిధిలోని డివిజన్లలో ప్రజల తీర్పు ఎలా ఉంటుందనే విషయమై ఉత్కంఠ నెలకొంది. జీహెచ్ఎంసీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకం కింద ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం డిస్కౌంట్‌ను కల్పిస్తోంది. హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లు క్యూర్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో రూ.2300 కోట్ల ట్యాక్స్ ప్రకటించిందే. పరిధిలో 11 లక్షల 45 వేల 321 నిర్మాణాలు ఉండగా వాటి పరిధిలో రూ.863 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ వసూ లైంది. అలాగే సైబరాబాద్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో 9 లక్షల 43 వేల 432 భవనాలుండగా రూ. 916 కోట్లు ఆదాయం సమకూరింది. మల్కాజ్‌గిరి కార్పొరేషన్?లో 7 లక్షల 91 వేల 507 నిర్మాణాలకు రూ. 502 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు బల్దియా తెలిపింది.

# కాంగ్రెస్‌లో కుమ్ములాటలు.. క్రమశిక్షణ కమిటీ విచారణ



**హైదరాబాద్, మే 31 :** తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమావేశం (ఆదివారం) గాంధీభవన్‌లో సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కమిటీ చర్చిస్తోంది. పాలకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న అంతర్గత విభేదాలు, కామారెడ్డి జిల్లా నాయకుల మధ్య తలెత్తిన వివాదాలపై కమిటీ దృష్టి సారించింది. పాలకుర్తిలో కాంగ్రెస్ అంతర్గత పోరు.. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పరస్పర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి క్రమశిక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. హరి ప్రసాద్ రెడ్డి, కృష్ణ కిషోర్‌లపై పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ యశస్వినీ రెడ్డి ఫిర్యాదు చేశారు. మరోవైపు హరి ప్రసాద్ రెడ్డి, కృష్ణ కిషోర్ వర్గం కూడా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసింది. ఝాన్సీ రెడ్డి షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ పార్టీ నాయకులను పట్టించుకోవడం లేదని వారు ఫిర్యాదు చేశారు. ఈ పరస్పర ఫిర్యాదులను పరిశీలించిన క్రమశిక్షణ కమిటీ రెండు వర్గాలకు నోటీసులు జారీ చేసింది. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న యశస్వినీ రెడ్డి, ఇవాళ కమిటీ ముందు హాజరై తన వివరణ ఇచ్చారు. కామారెడ్డి నేతల వివాదం.. అదే సమయంలో కామారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకుల మధ్య నెలకొన్న వివాదం కూడా క్రమశిక్షణ కమిటీ ముందుకు వచ్చింది. టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై.. షబ్బీర్ అలీ వర్గం ఫిర్యాదు చేశారు. షబ్బీర్ అలీని ఉద్దేశించి చంద్రశేఖర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని షబ్బీర్ అలీ వర్గం ఆరోపించింది. అంతేకాకుండా సొంత పార్టీ నాయకులకు బదులుగా ఇతర పార్టీల నేతలకు చంద్రశేఖర్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని కూడా షబ్బీర్ అలీ వర్గం ఫిర్యాదు చేసింది.

# ఈదులకుంట భూముల వ్యవహారం.. నన్ను వివాదాల్లోకి లాగొద్దు



**శేరిలింగంపల్లి :** రెవెన్యూ పరిధిలోని ఈదులకుంట చెరువు భూముల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలు సత్యదూరం అని ఎమ్మెల్సీ కూర్మయ్యగారి నవీన్ కుమార్ తెలి పారు. ఆ భూముల వ్యవహారంతో నా సం స్థలకు, నా కుటుంబానికి ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. వార్తల్లో ప్రసారమైన కె.నవీన్ కుమార్ అనే వ్యక్తిని నేను కాదు.. ఆయన ఎవరో నాకు తెలియదని అన్నారు. నా పేరులోని సారూప్యతను ఆధారంగా చేసుకుని.. దాన్ని నాకు ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ మండిపడ్డారు. ఇది రాజకీయంగా నాపై బురదజల్లే ప్రయత్నంగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలు నిర్ధారించకుండా, ఆధారాలు లేకుండా నన్ను వివాదంలోకి లాగడం తగదు అని సూచించారు. నాపై ఈదులకుంట వ్యవహారంలో ఆరోపణలు చేస్తున్నవారు.. వార్తలు ప్రసారం చేసిన సంబంధిత మీడియా సంస్థలు వెంటనే వాస్తవాలను పరిశీలించి కథనాలను సరిదిద్దాలని కోరారు. నా ప్రతిష్ఠకు భంగం కలిగేలా తప్పుడు ప్రచారం కొనసాగిస్తే.. సంబంధిత వ్యక్తులు, మీడియా సంస్థలపై చట్టరీత్యా చర్యలకు వెనుకడనని హెచ్చరించారు. తనపై వస్తున్న అసత్యప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు కోరారు. వాస్తవాలను మాత్రమే విశ్వసించాలన్నారు.

# తెలంగాణలో జూన్ 3 వరకు ఎండలే - ఈసారి 20 నుంచి 30 శాతం లోటు వర్షపాతం



**హైదరాబాద్ :** తెలంగాణలో జూన్ మూడో తేదీ వరకు ఎం డల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ శనివారం వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమో దవుతాయని స్పష్టం చేసింది. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను కూడా జారీ చేసింది. 31వ తేదీన 28 జిల్లాలు, జూన్ ఒకటిన 11 జిల్లాలు, 2వ తేదీన 12, మూడో తేదీన 17 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని సూచించింది. శనివారం తెలంగాణలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో 45.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం 45.3, నిర్మల్ జిల్లా మామడ 45.2, ములుగు జిల్లా మంగపేట 45.2, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మం డలంలో 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. అత్యవసర సమయాల్లో తప్ప బయ కు వెళ్లొద్దని అధికారులు పేర్కొంటున్నారు. తాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. కేరళకు మరో ఐదు రోజుల్లో నైరుతి : శనివారం నాటికి అరేబియా మహా సముద్రంతో పాటు లక్షద్వీప్, ఆగ్నేయ, నైరుతి బంగాళా ఖాతం ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించాయి. మరో ఐదు రోజుల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలను తాకడానికి పరిస్థితులు అనువుగా ఉన్నాయని వాతావరణ విభాగం వెల్లడించింది. ఈసారి తెలంగాణలో వర్షపాతం కొంత లోటుగా ఉంటుందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. ఉత్తర, దక్షిణ తెలంగాణల్లో 20 నుంచి 30 శాతం లోటు ఉంటుందని, మధ్య తెలంగాణలో మాత్రం సాధారణంగా ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వడదెబ్బతో 13 మంది మృతి : ఎండల తీవ్రత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం వివిధ ప్రాంతాల్లో వడ దెబ్బకు గురై 13 మంది మృతి చెందారు. అత్యధికంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదుగురు, కరీంనగర్‌లో ముగ్గురు, నల్గొండలో ముగ్గురు, నిజామాబాద్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సిద్దిపేటలో ఒకరు మృతి చెందారు. రైతులకు ముందస్తు సమాచారం : తెలంగాణలో రైతులకు వాతావరణ పరిస్థితుల పై ముందస్తు సమాచా రం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ సాంకేతికత, డేటాల అనుసంధానంతో సాటిలైట్ ఆధారిత వాతావరణ అంచనాలతో రూపొంది ంచిన సమాచారాన్ని 17 జిల్లాల్లోని రైతులకు సెల్‌ఫోన్ల ద్వారా అందించే కార్యక్ర మాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు సచివాలయంలో ప్రారంభించారు. తొలి వాతావరణ సూచనను వాట్సాప్ ద్వారా తెలంగాణ రైతాంగానికి పంపించారు. వాతావరణం సలహా పేరిట : తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం పేరుతో వ్యవసాయశాఖ దీనిని ప్రతిష్ఠాత్మకంగా రూపొందించింది. దీని అమలుకు డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ (డీఐఎల్), ఇండియా ఎవిడెన్స్ యాక్షన్ సంస్థలతో ఎంఓయూ కూడా కుదుర్చుకుంది. వాతావరణశాఖ సహకారంతో ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కుమురంభీం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లోని దాదాపు 304 మండలాలకు చెందిన 15 లక్షల మంది రైతులకు వాట్సప్ ద్వారా సమాచారాన్ని వేగంగా చేరవేస్తారు. ఈ కార్యక్రమాన్ని త్వరలో మిగిలిన జిల్లాలకు విస్తరిస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, సంచాలకుడు గోపి, సహకార శాఖ ప్రత్యేక డైరెక్టర్ రాహుల్ రాజ్, ఎవిడెన్స్ యాక్షన్ సంస్థ కంట్రీ డైరెక్టర్ అంకుర్‌గర్ తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట ల్యాండ్ స్కామ్ - వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాత్రపై ఆధారాలు దొరికాయి



**గండిపేట:** గండిపేటలో రూ.1500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు యత్నించారు. ఈ కబ్జాలో ఏపీ వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కీలకంగా వ్యవహరించా రు. భూకబ్జా వ్యవహారంలో బొల్లా బ్రహ్మనాయు డిపై ఆధారాలు లభ్యమైనట్టు శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. నకిలీ జీవో కోసం రాధాకృష్ణకు బొల్లా బ్రహ్మనాయుడు రూ.4 కోట్లు ఇచ్చినట్టు గుర్తించామని డీసీపీ వెల్లడిం చారు. భూమి క్రమబద్ధీకరించాలని కలెక్టర్, సీసీఎల్ఏకు దస్త్రాలు వెళ్లినట్టు సృష్టించారని తెలిపారు. రాధాకృష్ణ చెప్పిన విషయాలు, నిమ్మల కుటుంబం చెప్పిన విషయాలు సరిపో లాయని, రాధాకృష్ణ 9 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అతని వద్ద కందుకూరు, అంబర్‌పేటలో స్థల పత్రాలు లభించాయని చెప్పారు. వివిధ నకిలీ సంస్థలను సృష్టించి స్టాంపులు తయారు చేశారని శ్రీనివాస్ వెల్లడించారు. లాయర్‌తో పాటు మరో ఇద్దరి సహకరం : భూమి క్రమబద్ధీకరించాలని కలెక్టర్, సీసీఎల్ఏకు దస్త్రాలు వెళ్లినట్లు సృష్టించారని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఐఏఎస్ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఆర్డర్లు సృష్టించారన్నారు. మొదటి నుంచి జరిగిన ప్రక్రియకు సంబంధించిన ఆర్డర్లు సీజ్ చేశామని చెప్పారు. ఫేక్ ఆర్డర్లు తయారీలో రాధాకృష్ణ లాయర్‌తో పాటు మరో ఇద్దరు సహకరించినట్లు తేలిందని, రాధాకృష్ణ చెప్పిన విషయాలు, నిమ్మల కుటుంబం చెప్పిన విషయాలు సరిపోలాయని తెలిపారు. రూ.4 కోట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది : బొల్లా బ్రహ్మనాయుడు, రమేష్ పాత్రపై ఆధారాలు దొరికాయన్న డీసీపీ రాధాకృష్ణ.. భూమికి సంబంధించిన ఆర్డర్లు తయారు చేశారని స్పష్టం చేశారు. నకిలీ జీవో కోసం రాధాకృష్ణకు రూ.4 కోట్లను బ్రహ్మనాయుడు ఇచ్చారని తెలిపారు. రాధాకృష్ణ లాయర్ బృందానికి మరో రూ.4 కోట్లు ఇచ్చినట్లు తెలిసిందని చెప్పారు. నగదు రూపంలో లావాదేవీ జరిగినందున ఎక్కడికి వెళ్లాయో ట్రాక్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఐదు గురిని అరెస్టు చేశాం : కేసు నమోదు కాగానే పత్రాలు దాచిపెట్టాలని డ్రైవర్ ప్రవీణ్‌కు రాధా కృష్ణ చెప్పారని, పత్రాలు తరలించే క్రమంలో డ్రైవర్ ప్రవీణ్‌ను అరెస్టు చేశామని శ్రీనివాస్ అన్నారు. ఫోర్జరీ సంతకాలతో సీసీఎల్ఏ, హైడ్రా ఆఫీసులు క్లియరెన్స్ ఇచ్చినట్లు సృష్టించారని తెలిపారు. రాధాకృష్ణ 9 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని డీసీపీ తెలిపారు. రాధాకృష్ణకు సంబంధించి కందుకూరు, అంబర్‌పేటలో స్థలాల పత్రాలు లభించాయని, వివిధ నకిలీ సంస్థలు సృష్టించి స్టాంపులు తయారు చేశారని వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్టు చేశామని, ఇదే కేసులో మరో ఐదుగురిని అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నామని వివరించారు. పలు వస్తువులు స్వాధీనం : ఈ కేసులో ఏ9 రాధాకృష్ణ, ఏ10 ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేశామని తెలిపారు. నిందితుల నుంచి భారీగా నకిలీ జీవో కాపీలు, 12 చెక్‌బుక్‌లు, 10 ఏటీఎం కార్డులు, 12 చెక్‌బుక్‌లు, 3 ల్యాప్‌టాప్‌లు, 2 ఫోన్లు, 13 స్టాంపులు, 7 బ్యాంకు పాస్‌బుక్‌లు, 10 ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. "భూమి క్రమబద్ధీకరించాలని కలెక్టర్, సీసీఎల్ఏకు దస్త్రాలు వెళ్లినట్లు సృష్టించారు. ఐఏఎస్ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఆర్డర్లు సృష్టించారు. ఫేక్ ఆర్డర్లు తయారీలో రాధాకృష్ణ లాయర్‌తో పాటు మరో ఇద్దరు సహకరించినట్లు తేలింది. రాధాకృష్ణ చెప్పిన విషయాలు, నిమ్మల కుటుంబం చెప్పిన విషయాలు సరిపోలాయి. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, రమేష్ పాత్రపై ఆధారాలు దొరికాయి. రాధాకృష్ణ, బృందం భూమికి సంబంధించిన ఆర్డర్లు తయారు చేసింది. నకిలీ జీవో కోసం రాధాకృష్ణకు రూ.4 కోట్లను బ్రహ్మనాయుడు ఇచ్చారు"

# రాజీవ్ గాంధీ విగ్రహం తొలగింపు.. వీ హనుమంతరావు ఆందోళన



**ఖమ్మం:** ఖమ్మంలో అధికారులు దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించారు. ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డున గల మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అధికారులు తొలగించడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమం తరావు నిరసన తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించడం దారుణమని, తొలగించిన విగ్రహాన్ని వెంటనే అదే స్థానంలో పునఃప్రతిష్ఠించాలని స్థానిక నేతలతో కలిసి వీహెచ్ హనుమంతరావు డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులు నేతృత్వం వహిస్తున్న ఖమ్మంలో రాజీవ్ గాంధీ విగ్రహం తొలగించడం, ఆ విగ్రహాన్ని తొలగింపునకు వ్యతిరేకంగా సొంత పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు ఆందోళన చేపట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# యువత రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నారు.



యువత రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. దయచేసి వారికి గోడలు కట్టకండి అని కోరారు. కేసీఆర్, కేటీఆర్ వంటి నాయకత్వంలో పనిచేసేందుకు రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు. మేం గులాబీ జెండాలు ఎత్తాలి.. తెలంగాణను మళ్లీ అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని అన్నప్పుడు.. కొత్త రక్తాన్ని రానివ్వాలని అన్నారు. కానీ నువ్వు అక్కడికి పోవాలంటే పర్మిషన్.. నువ్వు ఇక్కడికి పోవాలంటే పర్మిషన్ .. నువ్వు చెప్పిపోవాలంటే అది రాజకీయం కాదు.. బానిసత్వం అవుతుందని అన్నారు. మనం తెలంగాణ కోసం కొట్లాడిందే బానిసత్వం లేని స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసమని తెలిపారు

# కవిత వెనుక సీఎం చంద్రబాబు టీఆర్ఎస్ పార్టీ జెండాలో పసుపు రంగు




**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త పార్టీతో ముం దుకు వచ్చిన కల్వకుంట్ల కవిత .. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశా రు. తెలంగాణ రక్షణ సేన పార్టీకి చెందిన జెం డాలో పసుపు రంగు ఉండటంపై మాజీ ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. పసుపు రంగు అంటే తనకు చాలా ఇష్టమని.. భూమి పుట్టినప్పటి నుంచి పసుపు రంగు ఉందని పేర్కొన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీకి మాత్రమే పసుపు రంగు సొంతం అని చెప్పడం అన్యాయమని తెలిపారు. నిజామాబాద్ జిల్లా ప్రజ లకు పసుపు అంటే చాలా సెంటిమెంట్ అని కవిత స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో ఎక్కువ పండించేది పసుపు పంటేనని తేల్చి చెప్పారు. అంతేకాకుండా ప్రతీ ఆడబిడ్డకు పసుపు అంటే ఒక సెంటిమెంట్ అని తెలిపారు. ఆడబిడ్డలు తమ జీవితాంతం పసుపు, కుం కుమలు ఉండాలని కోరుకుంటారని కల్వకుంట్ల కవిత వెల్లడించారు. పసుపు అంటే వెలుతురు, సమృద్ధి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా ఉండాలని తాను పసుపు రంగును తన జెండాలో పెట్టుకున్నట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి నుంచి తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించే స్థాయికి తాము ఎదిగామని అందుకే తన జెండా రంగులో జాగృతి జెండాలోని ఆకుపచ్చ రంగును కూడా తీసుకున్నట్లు వివరించారు. తెలంగాణ రైతుల కోసం, మైనారిటీ వర్గాలను కూడా తెలంగాణ రక్షణ సేన రిప్రెంజెంట్ చేస్తుందని.. అందుకే ఆకుపచ్చ రంగుకు ఎంచుకున్నట్లు కవిత తెలిపారు. నీలి రంగు అనేది శ్రామికుల రంగు అని వెల్లడించారు. ఎస్సీలు, శ్రామిక వర్గాలు, సామాజిక తెలంగాణ కోసం తమ పార్టీ జెండాలో నీలి రంగు చేర్చినట్లు వివరించారు. కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీలో ఆకుపచ్చ రంగుతోపాటు పసుపు పచ్చ జెండాను ఎందుకు ఉంచారని అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు. కవిత కొత్త పార్టీ పెట్టడం వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందని పలువురు బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు.

సోమవారం, జూన్ 01, 2026
ప్రజావాణి తెలుగు దినపత్రిక



# హీరో అజిత్ ఇంట్లో విషాదం.. సానుభూతి తెలిపిన పవన్ కళ్యాణ్



**అమరావతి, మే 31:** తమిళ నటుడు , హీరో అజిత్ కుమార్ ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. హీరో అజిత్ తల్లి మోహిని మణి శనివారం కన్నుమూశారు. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ .. అజిత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "అజిత్ మాతృమూర్తి మోహిని మణి కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నా. మోహిని మణి గారు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. మాతృ వియోగపు బాధ నుంచి అజిత్ గారు త్వరగా కోలుకోవాలి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను." అంటూ పవన్ కళ్యాణ్ తరుపున డిప్యూటీ సీఎం కార్యాలయం ట్వీట్ చేసింది. 85 ఏళ్ల మోహిని గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. తల్లి మరణించే సమయానికి అజిత్ దుబాయ్‌లో ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే అజిత్ దుబాయ్ నుంచి బయల్దేరి చెన్నైకు చేరుకున్నారు. అజిత్ కుమార్ తండ్రి కూడా మూడు సంవత్సరాల కిందట కన్నుమూశారు. మోహిని మణికి అజిత్‌తో పాటు అనూప్ , అనిల్ కుమార్ అనే మరో ఇద్దరు కుమారులు ఉన్నారు. మరోవైపు అజిత్ తల్లి మరణించిన సంగతి తెలుసుకుని పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా సంతాపం వ్యక్తం చేస్తు?న్నారు. మోహిని మణి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే తమిళనాడు సీఎం విజయ్ స్వయంగా అజిత్ ఇంటికి వెళ్లారు. సీఎం అజిత్ ఇంటికి వెళ్లారు. వీరిద్దరూ కలిసి అజిత్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించటం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత త్రిషతో కలిసి కనిపించటం ఇదే తొలిసారి. కారులో అజిత్ నివాసానికి చేరుకున్న ఇద్దరూ.. మోహిని మణి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం అజిత్ కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు అజిత్, విజయ్ తమిళ సినిరంగంలో ఒకప్పుడు రైవల్స్‌గా పేరొందారు.

# నీ డ్రామాలు ఇక చెల్లవు.. జగన్‌పై నారా లోకేశ్ ధ్వజం



**అమరావతి, మే 31 :** దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని నంద్యాల జిల్లాలో ఓ వ్యక్తి ధ్వంసం చేశాడు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన పోస్టుపెట్టారు. 'హ్యాష్ ట్యాగ్‌లతో పోస్టు చేశారు. జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం వరుస నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇటువంటి రాజకీయ డ్రామాలను తిరస్కరించినప్పటికీ వాటిని కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రస్తావించారు. 'బాబాయి గుండెపోటు, కోడి కత్తి, గులకరాయి నాటకాల రాయుడు జగన్' అంటూ విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు వైసీపీ కార్యకర్తలను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన జమ్ములయ్య అనే వ్యక్తి వైసీపీ నేతల అనుచరుడేనని పోలీసులు గుర్తించారని అన్నారు. ఈ ఘటన వెనుక వైసీపీ కుట్ర ఉందని ఆరోపించారు. ఎన్నిసార్లు బహిర్గతమైనా వైసీపీ నాయకత్వం తమ రాజకీయ విధానాన్ని మార్చుకోవడం లేదని విమర్శించారు. అంతేకాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో వైసీపీ అనుసరిస్తున్న విధానాలను 'క్రిమినల్ పాలిటిక్స్'గా అభివర్ణిస్తూ, ప్రజలు వాస్తవాలను గమనించాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

# ఈ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షం



**అమరావతి, మే 31:** రాగల మూడు గంటల్లో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. అంతేకాకుండా.. 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్స్ కింద నిలబడవద్దని ప్రజలకు సూచించారు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ చెప్పారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో 17 మండలాల్లో వడగాల్పులు వీస్తాయని సంస్థ హెచ్చరించింది. ఎండల తీవ్రత అధికంగా ఉందని.. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దని ప్రజలకు వైద్యులు స్పష్టం చేశారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా మజ్జిగ, ఓఆర్ఎస్ తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో తేమ వల్ల ఉక్కపోత అధికంగా ఉంటుందని వివరించింది. రాబోయే రెండు రోజులు ఇదే పరిస్థితి ఉండవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# మంత్రాలయంలో విషాదం - తుంగభద్రలో గల్లంతై ఐదుగురు మృతి



**తుంగభద్ర:** వారంతా బంధుల ఇంట్లో నిర్వహించే శుభకార్యానికి వచ్చారు. బంధువులతో సంతోషంగా ముచ్చటించారు. ఆ తర్వాత బాలుడితో సహా ఐదుగురు వ్యక్తులు తుంగభద్ర నది చూసేందుకు వెళ్లారు. అనంతరం నీటిలోకి దిగారు. ఈ క్రమంలో బాలుడు నీటిలో కొట్టుకుపోతుండగా అతడిని కాపాడేందుకు ప్రయత్నించి మరో నలుగురు గల్లంతయ్యారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి ఐదుగురి మృతదేహాలను వెలికితీశారు. ఈ విషాద ఘటన కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మంత్రాలయంలో కాళప్పాచారి ఇంట్లో ఆదివారం వ్రతం ఉండటంతో శనివారం నాడు బంధువులు వచ్చారు. ఇందులో ఆరుగురు వ్యక్తులు తుంగభద్ర నది చూసేందుకు శనివారం సాయంత్రం వెళ్లారు. ఆ తర్వాత నీటిలోకి దిగారు. ఈ క్రమంలో బాలుడు యువన్ చంద్ర(5) నీటిలో కొట్టుకుపోతుండగా అతడిని కాపాడేందుకు ప్రయత్నించి ఒకరి తర్వాత ఒకరు నదిలో గల్లంతయ్యారు. అపర్ణ అనే బాలిక ప్రమాదం నుంచి బయటపడి బంధువులకు సమాచారమిచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న మంత్రాలయం సీఐ దస్తగిరి బాబు, అగ్నిమాపక అధికారులు, మత్స్యకారుల సహకారంతో ఘటనా స్థలానికి చేరుకొని నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన వారు వడ్ల సతీష్(25), రాఘవేంద్ర (25), వడ్ల ధను(22), సంధ్య(21)గా గుర్తించారు. శనివారం సాయంత్రం వడ్ల ధను (22) మృతదేహాన్ని వెలికితీశారు. మిగతా వారికోసం రాత్రి 8:30 గంటల వరకు గాలించినా వారి జాడ దొరకలేదు. ఈ క్రమంలోనే ఇదస్తగిరి బాబు, అగ్నిమాపక అధికారులు, వాళ గాలింపు చర్యలు చేపట్టగా యువన్ చంద్ర, సతీష్ చంద్ర, రాఘవేంద్ర, సందస్తగిరి బాబు, అగ్నిమాపక అధికారులు, ృతదేహాలను పోస్ట్?మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో సతీష్ చంద్ర, యువన్ చంద్ర తండ్రీ కుమారులు కాగా మిగతా వారంతా దగ్గరి బంధువులు. దీంతో శుభకార్యం జరగాల్సిన ఇంట రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై జిల్లా ఇంచార్జ్? మంత్రి నిమ్మల రామానాయుడు, పరిశ్రమలశాఖ మంత్రి భరత్ విచారం వ్యక్తం చేశారు.

# ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.. కొత్తగా స్పౌజ్ పింఛన్లు, లబ్ధిదారుల ముంగిటకే పెన్షన్ కానుక




**అమరావతి, మే 31:** ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక భద్రతే ధ్యేయంగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం.. అర్హులైన పేదలకు ప్రతి నెల మొదటి తారీఖునే ఆర్థిక అండను అందించేందుకు సర్వం సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి సంబంధించి జూన్ నెలకు గాను ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. గడువులోగా నిధులను చేర్చాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఏకంగా రూ. 2,728 కోట్లను ఒకే విడతగా విడుదల చేసింది. జూన్ 1న సోమవారం ఉదయం నుంచే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అత్యంత పారదర్శకంగా ఈ నిధులను పంపిణీ చేయనున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల చేతికి ఆర్థిక భరోసా అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ సారి సచివాలయాల సిబ్బందిని, ప్రత్యేక యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. గతంలో పింఛన్ల కోసం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ విధానాన్ని పూర్తిగా మార్చివేసి.. నేరుగా వారి ముంగిటకే లబ్ధిని చేకూరుస్తోంది. ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బయోమెట్రిక్, ఐరిస్ గుర్తింపు ఆధారంగా నూతన పెన్షన్ నగదును అందజేయనున్నారు. ఈ నెల పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం మరో మానవీయ కోణాన్ని ప్రదర్శించింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 5,606 స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసింది. 60 ఏళ్లు దాటిన భార్యాభర్తల్లో ఒకరు మరణిస్తే.. జీవించి ఉన్న భాగస్వామికి ఇచ్చే ఈ పింఛన్ల కోసం ప్రత్యేకంగా రూ. 2.24 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. దీనివల్ల ఎంతోమంది అర్హులైన, ఆసరా కోల్పోయిన కుటుంబాలకు కొత్తగా ప్రభుత్వ తోడ్పాటు లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల మొత్తం 62,34,445 మంది లబ్ధిదారులు ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందుకోనున్నారు. ఇందులో వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులు ఉన్నారు. రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, బడ్జెట్ లోటు ఉన్నప్పటికీ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెనకడుగు వేయకుండా అండగా నిలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వస్తోంది. ఇప్పటివరకు కేవలం సామాజిక భద్రతా పింఛన్ల కోసమే ఏపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో రూ. 65,886.57 కోట్లను ఖర్చు చేయడం విశేషం. ఇంత భారీ ఎత్తున నిధులను సంక్షేమానికి మళ్లించడం రాష్ట్ర చరిత్రలోనే సరికొత్త రికార్డుగా నిలిచింది. లబ్ధిదారులకు ఎక్కడా సాంకేతిక సమస్యలు రాకుండా ఉండేందుకు గాను గ్రామ, వార్డు సచివాలయా ల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను కూడా ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా లబ్ధిదారులను సచివాలయాలకు రప్పించకుండా.. నూటికి నూరు శాతం ఇళ్ల వద్దే పంపిణీ పూర్తి చేయాలని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.

# పోలీసులపై దాడులు సహించం.. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం



**విశాఖపట్నం, మే31 :** విధి నిర్వహణలో ఉన్న పోలీసుపై దాడి జరగడం దురదృష్టకరమని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. హోంగార్డ్ వెంకటరమణపై కొంతమంది కత్తితో దాడి చేశారని పేర్కొన్నారు. ఈ ఘటనలో వెంకటరమణకు గాయాలయ్యాయని చెప్పుకొచ్చారు. షీలానగర్ కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న హోంగార్డును.. హోంమంత్రి అనిత (ఆదివారం) పరామర్శించారు. లంకెలపాలెం వద్ద విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై కొంతమంది దాడి చేశారు. ఈ ఘటనలో హోం గార్డు వెంకటరమణకు గాయాలయ్యాయి. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి అనిత తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆమె ఆదేశించారు. వెంకటరమణ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. తక్షణమే పోలీసులు స్పందించి ఆస్పత్రిలో ఆయనను చేర్పించారని తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో వెంకట రమణ చికిత్స పొందుతున్నారని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని అనిత చెప్పారు. ఇలాంటి సంఘటనలు జరిగేటప్పుడు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. పోలీసులు ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# క్రీడల్లో నిజాయతీగా ఆడినవారికి ఉద్యోగాలొస్తాయనడానికి మేమే నిదర్శనం



**అమరావతి, మే31:** మెగా డీఎస్సీ-2025 నిర్వహణపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ డీఎస్సీ నిర్వహణపై జరుగుతున్న దుష్ప్రచారాలను వారు ఖండించారు. ఈ వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం అమరావతిలో మెగా డీఎస్సీ-2025 స్పోర్ట్స్ కోటాలో నియామకం పొందిన ఉపాధ్యాయులు ఒక వీడియో విడుదల చేశారు. వేలాది మంది నిరుద్యోగులు నాలుగైదేళ్లు కష్టపడి చదివితే ఈ అవకాశం వచ్చిందని వారు వివరించారు. తమకు ఏ ఏ క్రీడల్లో ప్రావీణ్యం ఉందో ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సోదాహరణగా వివరించారు. అన్యాయంగా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దంటూ దుష్ప్రచారం చేసేవారికి ఉపాధ్యాయులు హితవు పలికారు. ప్రతిభ చూపిన వారికి ఈ డీఎస్సీలో న్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అవాస్తవాలను ఖండించేందుకు తమ వంతుగా ముందుకొచ్చామని ఉపాధ్యాయులు వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మద్దతు గత ప్రభుత్వం తమకు ఇవ్వలేదన్న టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో ఆడిన తమకు ఈ ఉద్యోగాలు వచ్చాయని స్పష్టం చేశారు. క్రీడల్లో నిజాయతీగా ఆడినవారికి ఉద్యోగాలొస్తాయనడానికి తామే నిదర్శనమని వారు తెలిపారు.

# ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఖరీఫ్‌కు సాగునీరు విడుదల - హర్షం వ్యక్తం చేసిన రైతులు



**ధవళేశ్వరం:** నీటిపారుదల వ్యవస్థపై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని మంత్రి కందుల దుర్గేశ్ ఈ సందర్భంగా వెల్లడించారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఖరీఫ్‌కు ఆయన సాగునీరు విడుదల చేశారు. అనంతరం మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల మేలును కోరే ప్రభుత్వమని ప్రస్తావించారు. మంత్రి కందుల దుర్గేశ్?తో పాటు కూటమి ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఆపై గోదావరికి జలహారతి ఇచ్చి మీట నొక్కి నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టా కాలువకు నీటి విడుదలతో తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఆయకట్టు రైతులు ఎంతగానో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌కు సాగునీరు విడుదల: తుపానులు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు సాగు విధానాన్ని కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. దీనికోసం గోదావరి డెల్టా కు ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ఒకరోజు ముందే సాగునీరు విడుదల చేసిందన్నారు. ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి డెల్టాకు నీరు విడుదల చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. రైతులు నాట్లు తొందరగా వేసుకోవాలని సూచన: ప్రస్తుతం తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు నీరు విడుదల చేస్తున్నామని, 15 రోజుల్లో కాలువల మరమ్మతులు పూర్తి కాగానే దశలవారీగా మిగిలిన కాలువలకు నీరు విడుదల చేస్తామన్నారు. ముందస్తు నీటి విడుదల వల్ల ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో ముందుగానే వరి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు.

# సీడీఎస్?గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ఎన్.ఎస్.రాజా సుబ్రమణి

భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్)గా జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జనరల్ అనిల్ చౌహాన్ పదవీకాలం మే 30న ముగిసిన నేపథ్యంలో ఆయన స్థానంలో రాజా సుబ్రమణి నియమితులయ్యారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా దిల్లీలోని సౌత్ బ్లాక్ లాన్స్‌లో జనరల్ రాజా సుబ్రమణికి త్రివిద దళాలు గౌరవ వందనాన్ని సమర్పించాయి. అనంతరం దేశ రాజధానిలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. పాకిస్థాన్, చైనా వ్యవహారాల్లో నిపుణుడిగా గుర్తింపు పొందిన సుబ్రమణి, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్(ఎన్ఎస్‌సీఎస్)లో సైనిక సలహాదారుగా సేవలు అందించారు. గతేడాది జులై 31న వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా ఆయన పదవీ విరమణ చేశారు.'సాయుధ బలగాల్లో స్వదేశీ ఆయుధాల అభివృద్ధిని వేగవంతం చేస్తాం'సీడీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సుబ్రమణి మీడియాతో మాట్లాడారు. సైనిక దళాల బలోపేతం, త్రివిధ దళాల మధ్య సమన్వయం, ఏకీకరణకు సంస్థాగతంగా సంస్కరణలు తేవడమే తన లక్ష్యమని ఆయన



స్పష్టంచేశారు. దేశ సార్వభౌ మత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షిం చడానికి కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. సాయుధ దళాలు అంకితభావం, ధైర్యం, వృత్తి నైపుణ్యంతో దేశానికి సేవ చేయడం కొనసాగిస్తాయని, ఈ మేరకు దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, రాజా సుబ్రమణి సీడీఎస్ పదవితో పాటు భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్' సెక్రటరీగా కూడా బాధ్యతలను నిర్వర్తించనున్నారు."భారత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా బాధ్యతలు స్వీకరించడం నాకు గౌరవంగా ఉంది. సాయుధ దళాలపై దేశం ఉంచిన నమ్మకానికి మేం కృతజ్ఞులం. భారతదేశ భద్రతను బలోపేతం చేసే 'సమగ్ర దేశ విధానంలో' భాగంగా మేం, భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, రక్షణ మంత్రిత్వ శాఖ, వ్యూహాత్మక సంస్థలు, సంబంధిత వర్గాలన్నీ ఐక్యంగా నిలుస్తాం. ఈ ప్రయాణంలో ఆదర్శప్రాయమైన నాయకత్వాని కి, సహకారానికిసంస్థలు, సంబంధిత వర్గాలన్నీ గాను, నా విశిష్ట పూర్వాధి కారులైన దివంగత జనరల్ బిపిన్ రావత్, జనరల్ అనిల్ చౌహాన్‌లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన సైనికులు, నావికులు, వాయుసేన యోధుల ధైర్యాన్ని, వృత్తి నైపుణ్యాన్ని మేం ఎప్పుడు గుర్తుంచుకుంటాం. వారి శిక్షణ, సంక్షేమం మా ప్రథమ ప్రాధాన్యతగా ఉంటుంది. వారి శౌర్యం, త్యాగం, దేశభక్తి మనకు స్ఫూర్తి నిస్తూనే ఉంటాయి. మన మాజీ సైనికులు, వీరనారీల సంక్షేమానికి మేం కట్టుబడి ఉన్నాం. సాయుధ దళాలు అంకితభావం, ధైర్యం, గౌరవం, వృత్తి నైపుణ్యంతో దేశానికి సేవ చేస్తూనే ఉంటాయని నేను భారత పౌరులకు హామీ ఇస్తున్నాను.'- ఎన్ఎస్ రాజా సుబ్రమణి, భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్'ఆత్మనిర్భరత మన జాతీయ భద్రతకు కేంద్ర స్తంభం'మరోవైపు, ఆత్మనిర్భరత గురించి కూడా సీడీఎస్? మాట్లాడారు. "ఆత్మనిర్భరత మన జాతీయ భద్రతకు కేంద్ర స్తంభం. ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్ అనే దార్శనికతను అమలు చేయడానికి మేం కట్టుబడి ఉన్నాం. సాయుధ దళాల పరివర్తన, జాయింట్‌నెస్, సినర్జీ, ఇంటిగ్రేషన్‌ను పెంపొందించే దృష్టి కేంద్రీకరిస్తాం. అలాగే, మన సాయుధ దళాల్లో స్వదేశీ ఆయుధాల అభివృద్ధి, ప్రవేశం, ఏకీకరణను వేగవంతం చేస్తాం. ఆలోచన, కార్యచరణలో నూతనత్వం మన సామర్థ్యానికి, అభివృద్ధికి చోదకశక్తిగా ఉంటాయి. సైన్యం, పరిశ్రమ, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, పరిశోధనా వ్యవస్థల మధ్య అధిక సహకారం ఆధునీకరణకు కీలక చోదకశక్తిగా ఉంటుంది. మన జాతీయ ప్రయోజనాలను కాపాడటంలో మన సాయుధ దళాలు నిరంతరం వృత్తి నైపుణ్యాన్ని, కార్యాచరణ నిర్ణయాత్మకతను ప్రదర్శించాయి" అని సుబ్రమణి తెలిపారు.

# దమ్ముంటే నాతో బంగ్లా ఖాళీ చేయించండి.. బీహార్ సర్కారుకు రబ్రీదేవి సవాల్

**బీహార్ :** ప్రభుత్వ బంగ్లా వివాదం మరోసారి తీవ్రరూపం దాల్చింది. మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత రబ్రీదేవి ఉం టున్న అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయగా.. ఆమె అందుకు ససేమిరా అంటున్నారు. దమ్ముంటే తనను బలవంతంగా ఖాళీ చేయించాలని ప్రభుత్వానికి ఆమె సవాల్ విసిరారు. ఈ పరిణామంతో ఎన్డీఏ ప్రభుత్వానికి, ఆర్జేడీకి మధ్య మాటల యుద్ధం ముదిరింది.పట్నాలోని 10 సర్క్యులర్ రోడ్ బంగ్లాలో రబ్రీదేవి దశాబ్దానికిపైగా నివసిస్తున్నారు. అయితే ఈ నెల 27న భవన నిర్మాణ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ బంగ్లాను పాడి, మత్స్యశాఖ మంత్రి నంద్ కిశోర్ రామ్‌కు కేటాయించారు. ఈ ఉత్తర్వులు వచ్చినప్పుడు సెలవుపై ఉన్న రబ్రీదేవి, తిరిగి పట్నా విమానాశ్రయానికి చేరుకోగానే ఈ విషయంపై మీడియా ప్రశ్నించింది. దాంతో ఆమె తీవ్రంగా స్పందించారు. 'సామ్రాట్ చౌదరి ముఖ్యమంత్రి అయినందుకు చాలా ఉత్సాహంగా ఉన్నట్టున్నారు. దమ్ముంటే వాళ్ల



ప్రభుత్వమే నన్ను బలవంతంగా ఖాళీ చేయించాలి. నేను మాత్రం ఇల్లు ఖాళీ చేయను' అని స్పష్టంచేశారు.గతంలో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఆమెకు ఈ బంగ్లాను కేటాయించింది. అయితే ఇప్పుడు ఖాళీ చేయాలని కోరడం రాజకీయ కక్ష సాధింపేనని ఆర్జేడీ ఆరోపిస్తోంది. ఈ వివాదంపై భవన నిర్మాణ శాఖ మంత్రి లేషి సింగ్ స్పందిస్తూ.. శాసనమండలి ప్రతిపక్ష నేతగా రబ్రీదేవికి 39, హార్డింగ్ రోడ్ బంగ్లాను ఇదివరకే కేటాయించామని, ఆమె అక్కడికి మారితే మంచిదని సూచించారు.

# ముగ్గురు భక్తుల మృతి.. ఒకరు తెలంగాణ వాసి

**ఉత్తరాఖండ్:** సాగుతున్న కేదార్‌నాథ్ యాత్ర సందర్భంగా విషాదం చోటు చేసుకుంది. వాతావరణం సరిగ్గా లేకపోవడం, అనారోగ్యం కారణంగా ముగ్గురు భక్తులు మరణించారు. వారిలో ఒకరు తెలంగాణకు చెందిన భక్తుడు ఉన్నాడు. భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపడటం వంటి కారణాలతో కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొండ చరియలు విరిగిపడటం వంటి కారణాలతో యాత్ర సాగడం లేదు. దీంతో ఎక్కడికక్కడ యాత్రను తాత్కాలికంగా నిలిపివేసినట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఈఓసీ) వెల్లడించింది. మృతులు ముగ్గురు రుద్రప్రయాగ్ ప్రాంతంలోనే ప్రాణాలు కోల్పోయారు. బాధితుల్లో గోపాల్ మిశ్రా (76) యాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా అనారోగ్యం కారణంగా



మరణించారు. నవగంజి లక్ష్మణ్‌జీ ఠాకూర్ (52) అనే వ్యక్తి యాత్రకు వెళ్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన బలగాని బలరాజ్ (49) కూడా అనారోగ్యం కారణంగా మరణించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ వాతావరణ సరిగ్గా లేకపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులు వెళ్లే రూట్లను మూసివేసి, వారికోసం వసతులు ఏర్పాటు చేశారు. విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులు అధికారులు సూచించిన చోట మాత్రమే ఉండాలని కోరారు.

# హెల్మెట్ పెట్టుకోకపోయి ఉంటే అభిషేక్ చనిపోయేవాడు

**సోనార్‌పుర్:** తన మేనల్లుడు, టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిపై బంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోనార్‌పుర్‌లో అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తర్వాత ఆయన ఛాతీలో రక్తపు గడ్డలు ఏర్పడ్డాయని తెలిపారు. ఎవరో అభిషేక్‌కు హెల్మెట్ పెట్టకపోయి ఉంటే ఆయన చనిపోయి ఉండేవాడని ఆరోపించారు. ప్రజలు రాళ్లు విసరడం, శారీరకంగా దాడి చేయడం వల్ల తన మేనల్లుడి ఛాతీ, పక్కటెముకల ప్రాం తంలో గాయాలయ్యాయని పేర్కొన్నారు. అభిషే క్‌కు సరైన చికిత్స అందించకుండా ఉండేం దుకు ఆస్పత్రులపై పైనుంచి ఒత్తిడి ఉందని విమర్శించారు.పోలీసులు భద్రత కల్పించలేకపోయారు : మమతఅభిషేక్‌కు చికిత్సను విశ్వసనీయ వైద్యులు తమ కుటుంబ వైద్యుల పర్యవేక్షణ లోనే కొనసాగించాలని మమతా బెనర్జీ కోరారు. అభిషేక్ సోనార్‌పుర్ పర్యటన గురించి పోలీసులకు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, వారు ఎందుకు తగిన భద్రత ఏర్పాట్లు కల్పించలేకపోయారని ప్రశ్నించారు. హింసను సృష్టించేందుకే బీజేపీ బయటి వ్యక్తులను





రప్పించిందని ఆరోపించారు. బీజేపీ చట్ట ప్రకారం పనిచేయాలని కోరారు. కాషాయం పార్టీ కనీసం ఎవరినీ చికిత్స పొందనీయడం లేదని ఆరోపించారు. ఆస్పత్రికి వచ్చినవారిలో ఎవరికి చికిత్స చేయాలి? ఎవరికి చేయకూడదు? అనే దానికి బీజేపీ నుంచి అనుమతి కావాలని మండిపడ్డారు. అంత అమానవీయంగా బీజేపీ తయారయ్యిందని ఫైర్ అయ్యారు."నిజంగా అభిషేక్‌ను ఆస్పత్రిలో చేర్చాల్సిన అవసరం లేకపోతే అతడిని మొదట ఐసీయూకి ఎందుకు తరలించారు. పలు వైద్య పరీక్షలు, స్కాన్‌లు చేయించుకోమని ఎందుకు సలహా ఇచ్చారు? అభిషేక్‌ను పరీక్షించిన డాక్టర్లు పలు గాయాలను గమ నించారు. తక్షణ వైద్య పరీక్షలు చేయించుకోమని అభిషేక్‌కు సలహా ఇచ్చారు. అభిషేక్ ముఖం, వీపు, ఛాతీ, మెడపై పలు బలమైన గాయాలయ్యాయి. గాయపడిన రోగికి చికిత్స అందించే విషయచేయి ంచుకోమని అభిషేక్‌కు ంలో వైద్యులు, ఆస్పత్రి అధికారులపై ఒత్తిడి తేవడం అత్యంత ఆందోళనకరమైన అంశం. రోగిని ఆస్పత్రిలో చేర్చుకోవడం, డిశ్చార్జ్ చేయడం, చికిత్స అందించడం వంటి నిర్ణయాలు పూర్తిగా వైద్యులకు సంబంధించిన అంశంగా ఉండాలి. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలి. రాజకీయ విభేదాలకు హింస, బెదిరింపులు, ఆయుధాలు ఏమాత్రం పరిష్కారం కావు. బీజేపీ అభిషేక్ బెనర్జీకి చికిత్స అందకూడదనే ఉద్దేశంతో అన్ని ఆస్పత్రులను బెదిరిస్తోంది. నేను ఓ ఆస్పత్రి నిర్వాహకుడితో కూర్చున్నప్పుడు తనకు పోలీసుల నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నా యని ఆయన నాతో చెప్పారు. వైద్యులు బాధలో ఉన్నారు. వారిపై ఒత్తిడి ఉంది. రాహుల్ గాంధీ నాకు ఫోన్ చేశారు. అభిషేక్ బెనర్జీని చికిత్స కోసం హైదరాబాద్‌కు గానీ లేదా మరెక్కడికైనా తరలించమని సూచించారు "-మమతా బెనర్జీ, మాజీ సీఎనాపై దాడికి బీజేపీయే కారణం : అభిషేక్తనపై దాడికి బంగాల్‌లో ఇటీవలే అధికారంలోకి వచ్చిన బీజేపీయే కారణమని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. ఇదంతా బీజేపీ ప్రేరేపిత చర్యే అని మండిపడ్డారు. ఇదేనా బీజేపీ ప్రజాస్వామ్య నమూనా? ఎన్నికలు జరిగి కనీసం నెల రోజు లు కూడా గడవకముందే ఇలా చేస్తున్నారని విమర్శించారు. తన రాజకీయ ప్రత్యర్థులను హత్య చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపి ంచారు. కాగా, అభిషేక్‌పై దాడి ఘటనలో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# బిల్డింగ్ కూలి నలుగురు మృతి.. 16 గంటలకుపైగా సహాయక చర్యలు

**న్యూఢిల్లీ:** ఐదంతస్తుల బిల్డింగ్ కూలిన ఘటనలో నలుగురు మరణించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో పది మందిని రక్షించారు. సుమారు 16 గంటలకుపైగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దక్షిణ ఢిల్లీలోని సాకేత్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఐదు అంతస్తుల భవనం శనివారం సాయంత్రం కూలిపోయింది. పోలీసులు, అధికారులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు పది మందిని కాపాడారు. నలుగురు వ్యక్తుల మృతదేహాలను బయటకు తీశారు.కాగా, కూలిన ఐదంతస్తుల బిల్డింగ్‌లో ఒక కోచింగ్ ఇన్‌స్టిట్యూట్, కేఫ్‌లు, పలు కార్యాలయాలు ఉన్నాయి. పని దినాల్లో ఆ భవనంలో సుమారు 200 నుంచి 300 మంది వరకు ఉద్యోగులు ఉండేవారని స్థానికులు తెలిపారు. వారాంతం



కావడంతో ఎక్కువ మంది మరణించే ప్రమాదం తప్పిందని చెప్పారు. ఆ బిల్డింగ్ పై అంతస్తులో నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆరోపించారు.మరోవైపు వైద్య ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తరచుగా వచ్చే బిల్డింగ్ పక్కనే ఉన్న రేకుల షెడ్డు క్యాంటీన్‌పైనా శిథిలాలు పడ్డాయి. దీంతో ఎంత మంది చిక్కుకున్నారో అన్నది తెలియడం లేదు. భారీ యంత్రాలు, హైడ్రాలిక్ కట్టర్లు, కెమెరాలు, జాగిలాల ద్వారా శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ఆదివారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. పరిసరాల్లోని శిథిలావస్థలో ఉన్న, ప్రమాదకరమైన భవనాలను తనిఖీ చేసి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కూలిన బిల్డింగ్ యజమానిపై మానవ హత్యతో పాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అతడ్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఆ రాగి శాసనాలు భారత్‌కు గర్వకారణం.. మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ


**న్యూఢిల్లీ:** భారత అథ్లెట్ ( గుర్విందర్ సింగ్ ) పై ప్రధాని నరేంద్ర మోదీ () ప్రశంసలు కురిపించారు. రాం లో జరిగిన జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ పోటీల గురించి ఆదివారం మన్‌కీ బాత్ 134వ ఎపిసోడ్‌లో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. వందమీటర్ల పరుగులో రికార్డులు సృష్టించిన అథ్లెట్లు గుర్విందర్, అనిమేష్ తో ఆయన నేరుగా మాట్లాడారు. కేవలం రెండు రోజుల్లోనే 100 మీటర్ల పరుగు పందెంలో జాతీయస్థాయిలో మూడు రికార్డులు సృష్టించామని మోదీ అన్నారు.ఈ అద్భుతమైన ఘనత సాధించిన ఇద్దరు అథ్లెట్లు గుర్విందర్ సింగ్, అనిమేష్‌కు అభినందనలు తెలిపారు. మోదీ పర్యటన సందర్భంగా ఇటీవల 'అనైమంగళం' రాగి శాసనాలను నెదర్లాండ్స్ ప్రభుత్వం భారత్‌కు తిరిగి అప్పగించింది. ఇది భారతీయులు గర్వించదగిన విషయమని మోదీ అన్నారు. ఇక, ఉత్తరప్రదేశ్‌లోని ఓ కాలువలో చిక్కుకుపోయిన డాల్ఫిన్‌ను కొందరు దాదాపు 13 గంటలపాటు శ్రమించి రక్షించారు. దీనికి సంబంచిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ప్రధాని మోదీ ఈ సంఘటనను కూడా మన్‌కీ బాత్‌లో



ప్రస్తావించారు.గంటలపాటు శ్రమించి డాల్ఫిన్‌ను కాపాడిన వారిని అభినందించారు. ఈ సహాయక చర్యల్లో కేంద్రం ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టిన డాల్ఫిన్ అంబుల్స్ కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. కేరళలోని ఆలువా ప్రాంతంలో స్విమ్మింగ్ క్లబ్ సేవలను మోదీ ప్రశంసించారు. ఈ క్లబ్ ద్వారా ఇప్పుటి వరకు 15 వేల మందికి పైగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవ బయటకు వెళ్లాల్సి వస్తే తాగునీరు వెంట ఉంచుకోవాలన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఎండల నుంచి రక్షణ కోసం వాడే పానీయాలు మామిడి పండ్లు, మజ్జిగ, షర్బత్, బేల్‌పనా గురించి ఆయన ప్రస్తావించారు.

# లెబనాన్‌లోని బ్యూఫోర్ట్ క్యాజిల్‌ను స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్ దళాలు

**ఇజ్రాయెల్ :** దక్షిణ లెబనాన్ లోని బ్యూఫోర్ట్ క్యాజిల్ ను ఇజ్రాయెల్‌కు చెందిన గోలానీ బ్రిగేడ్ దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. అనంతరం బ్యూఫోర్ట్ క్యాజిల్‌పై ఇజ్రాయెల్ పతాకాలను ఎగురవేశాయి. 1982లో లెబనాన్‌తో తొలి యుద్ధంలో ఇజ్రాయెల్ దళాలు ఈ కోటను మొదటిసారి స్వాధీనం చేసుకొన్నాయి. అప్పుడు కూడా గోలానీ బ్రిగేడ్ దళాలే పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్ దళాలతో పోరాడి కోటను ఆక్రమించాయి. నాటి నుంచి 2000 సంవత్సరం వరకు ఈ కోట ఇజ్రాయెల్ ఆధీనంలోనే ఉంది.ఆ తర్వాత లెబనాన్ ఆధీనంలోకి వచ్చింది. తాజాగా ఇజ్రాయెల్‌పై హమాస్ దళాలు భారీగా దాడులు చేసిన మర్నాడే తిరిగి ఈ కోటను ఐడీఎఫ్ స్వాధీనం చేసుకుంది. దక్షిణ లెబనాన్, ఉత్తర ఇజ్రాయెల్‌పై నిఘా పెట్టడానికి ఈ కోట అత్యంత వ్యూహాత్మక ప్రదేశం. ఈ ప్రాంతంలోని రాకెట్ లాంచింగ్ వ్యవస్థలపై తాము దృష్టి పెట్టబోతున్నట్లు ఇజ్రాయెల్ బలగాలు వెల్లడించాయి. 'బ్యాటిల్ ఆఫ్ బ్యూఫోర్ట్' ముగిసిన 44 ఏళ్ల తర్వాత



ఇజ్రాయెలీ దళాలు తిరిగి ఆ కోటపై పతాకాలను ఎగురవేశాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు.ఈ కోటను స్వాధీనం చేసుకోవడానికి యుద్ధ విమానాల సాయంతో ఇజ్రాయెల్ దళాలు భారీ ఎత్తున బాంబింగ్ నిర్వహించాయి. అదేవిధంగా భూతల పోరాటం కూడా చేశాయి. చివరకు కోటను దక్కించుకున్నాయి.

# ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరే అవకాశం

**అమెరికా:** ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వెల్లడించారు. చర్చలు విఫలమైతే సైనిక చర్య ఎల్లప్పుడూ ఒక ప్రత్యా మ్నాయంగా ఉంటుందని తేల్చిచెప్పారు. ఏ ఒప్పందమైనా అణ్వాయుధాలు ఉండవనే హామీతోనే జరగాలని ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు. ఒక గొప్ప ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నామన్న ఆయన, కుదరకపోతే సైనికపరంగా ఈ అంశాన్ని ముగించేస్తామన్నా రు.వెనిజువెలా సహా గతంలో జరిగిన సైనిక చర్యలను గుర్తుచేసిన ట్రంప్, వాటిని ఒక్క రోజు విజయాలుగా అభివర్ణించారు. సంతృప్తికరమైన ఒప్పందం కుదిరితే సైనిక చర్యల వైపు వెళ్లకుండా ఉండాలని, తాను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఒప్పందం కుదిరిన వెంటనే హర్మూజ్ జలసంధిని తెరవడం వంటి తక్షణ ప్రయోజనాల గురించి ప్రస్తావించారు. అణ్వాయుధాలు వదిలివేసేందుకు ఇరాన్ అంగీకరించినట్లు వివరించారు. ఇరాన్‌తో చర్చలను



కఠినమైన ప్రక్రియగా ట్రంప్ అభివర్ణించారు. ఇందుకు చాలా సమయం పడుతుందన్నారు. అయితే, తనకు ఈ విషయంపై ఎలాంటి తొందర లేదని ట్రంప్ పేర్కొన్నారు. తొందరపడితే మంచి ఒప్పందాన్ని కుదుర్చుకోలేమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సిట్యువేషన్ రూమ్'లో అమెరికా రక్షణశాఖ ప్రతినిధులతో సమావేశమైన ట్రంప్, ఇరాన్‌తో ప్రతిపాదిత శాంతి ఒప్పందంలో పలు సవరణలు కోరారని సీనియర్ అధికారి చెప్పారని, ఓ వార్తాసంస్థ తెలిపింది.'ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని ఇప్పటికే బలహీనపరిచాం' మరోవైపు, ఇరాన్ సైనిక సామ ర్థ్యాన్ని అమెరికా ఇప్పటికే బలహీ నపరిచిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ నౌకా, వైమానిక దళం పూర్తిగా ధ్వంసం అయినందున ఆ దేశంపై అమెరికాకు గణనీయమైన పట్టు ఉందని ట్రంప్? నొక్కి చెప్పారు. అయితే, నాయకత్వంలోని కొందరి వల్ల ఇరాన్ సైన్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయలేదని తెలిపారు. ఇరాన్‌లోని తీవ్రవాద శక్తులను, కీలక నాయకత్వాన్ని అమెరికా లక్ష్యంగా చేసుకుందని ట్రంప్ చెప్పారు.అయితే యుద్ధాన్ని కొనసాగించడం కంటే ఒప్పందం కుదుర్చుకోవడమే ఉత్తమమైన మార్గమని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఒకసారి ఒప్పందం కుదిరితే ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే అమెరికా తన లక్ష్యాలను సాధించలేకపోతే ప్రత్యామ్నాయ చర్యలు తప్పవని ట్రంప్? హెచ్చరించారు. 'వాషింగ్టన్ కావాల్సింది లభించకపోతే, దాన్ని వేరేవిధంగా ముగిస్తాం' అని స్పష్టం చేశారు.శాంతి ఒప్పంద ముసాయిదాలో మార్పును కోరిన ట్రంప్ఇదిలా ఉండగా, అమెరికా మీడియా సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం, ఇరాన్‌తో అమెరికా ప్రతినిధులు ఇటీవల కుదుర్చుకున్న శాంతి ఒప్పంద ముసాయిదాలో కొన్ని మార్పులు చేయాలని ట్రంప్ కోరినట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లోని సిట్యుయేషన్ రూమ్ సమావేశంలో ఆయన ఈ సూచనలు చేసినట్లు సమాచారం. ప్రత్యేకంగా ఇరాన్ అణు నిల్వలు, యురేనియం అంశాలకు సంబంధించిన నిబంధనలను మరింత బలంగా రూపొందించాలని ట్రంప్ కోరినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. దీంతో రెండు దేశాల మధ్య మరోసారి చర్చలు ప్రారంభమైనట్లు సమాచారం. ఈ ప్రక్రియ మరికొన్ని రోజులు కొనసాగే ఉందని నివేదికలు చెబుతున్నాయి.



## స్టార్ డమ్ వదిలి ప్రజాసేవలోకి.. దళపతి విజయ్ పై రామ్ చరణ్ ప్రశంసలు..

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ పెద్ది. పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ బుచ్చి బాబు సన తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఇదివరకు విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై హైప్ క్రియేట్ చేయగా.. మరోవైపు యుట్యూబ్, సోషల్ మీడియాలో పెద్ది సాంగ్స్ దుమ్మురేపుతున్నాయి. పక్కా స్పోర్ట్స్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టులో చరణ్ రగ్గడ్ లుక్ లో అలరించనున్నారు. దీంతో ఈ సినిమాను చూసేందుకు జనాలు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. జూన్ 4న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా కొద్ది రోజులుగా దేశంలోని ప్రధాన నగరాల్లో ఈవెంట్స్ నిర్వహిస్తుంది పెద్ది టీమ్. శనివారం చెన్నైలో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. ఈ వేడుకలో పాల్గొన్న చరణ్ తమిళనాడు సీఎం దళపతి విజయ్ పై ప్రశంసలు కురిపించారు.కెరీర్ పీక్స్ లో ఉండగానే ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టి విజయం సాధించిన విజయ్ దళపతిపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా విజయ్ కు అభినందనలు తెలిపారు. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తిగా ఆయన సీఎం కావడం పట్ల గర్వంగా ఉందన్నారు చరణ్. అలాగే తమిళనాడు ప్రజలకు శుభాకాంక్షలు చెప్పుకొచ్చారు.చరణ్ మాట్లాడుతూ.. “ఈ సినిమా కోసం మేమంతా దాదాపు రెండున్నరేళ్లు కష్టపడ్డాం. మా దర్శకుడు బుచ్చిబాబు ఐదారేళ్లు కష్టపడ్డారు. ఈ చిత్రం కోసం మూడు ఆటలు ఆడడమే కాదు.. అందుకు తగ్గట్టు మారడం కూడా కష్టమే. కానీ బుచ్చి స్క్రిప్ట్ డిమాండ్ అలాంటిది మరీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమ గర్వపడేలా చేస్తుంది. దీనిని తెలుగు వాళ్లలాగే తమిళ ప్రజలు ఆదరించాలని కోరుకుంటున్నా” అని అన్నారు. పెద్ది చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. దివ్యేందు శర్మ, జగపతి బాబు, కన్నడ నటుడు శివరాజ్ కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.

## చిన్నప్పుడే అమ్మ చనిపోయింది.. నాన్న తాగుడుకు అలవాటు.



సినీరంగుల ప్రపంచంలో ప్రతి ఒక్కరి జీవితం అంత అందంగా ఉండదు. వెండితెరపై తమ నటనతో అలరించిన తారలు రియల్ లైఫ్ లో మాత్రం ఎన్నో చీకటి రోజులను గడుపుతుంటారు. ఇటీవల పలు ఇంటర్వ్యూలో తమ చిన్ననాటి చేదు జ్ఞాపకాలను పంచుకుంటూ ఎమోషనల్ అవుతున్నారు పలువురు హీరోయిన్స్. తాజాగా ఓ నటి తన లైఫ్ గురించి చెప్తూ బావోద్వేగానికి గురైంది.సినీరంగంలో అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తారలు చాలా మంది ఉన్నారు. అందులో తేజస్వి మాదివాడ ఒకరు. హీరోయిన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు సినిమాలలో నటించి ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. సినిమాల కంటే ఎక్కువగా ఆమె రియాల్టీ షోలు, టీవీ ప్రోగ్రామ్స్, వెబ్ సిరీస్ ద్వారానే పాపులర్ అయ్యింది. ముఖ్యంగా బిగ్ బాస్ సీజన్ 2లో పాల్గొని తన ఆట తీరు, చలాకీతనంతో ఫేమ్ తెచ్చుకుంది. తెలుగులోనే కాకుండా హిందీలో పలు షోలలో పాల్గొని అక్కడ సైతం మరింత ఫేమస్ అయ్యింది. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన లైఫ్ గురించి చెబుతూ ఎమోషనల్ అయ్యింది.తేజస్వి మాట్లాడుతూ.. “నాన్న సింగరేణిలో పనిచేసేవాళఅలు. నాకు నాలుగేళ్లు ఉన్నప్పుడే మా నాన్నకు హైదరాబాద్ ట్రాన్ఫర్ అయ్యింది. దీంతో ఫ్యామిలీ మొత్తం ఇక్కడకు షిఫ్ట్ అయ్యాం. నాకు ఏడేళ్ల వయసులో మా అమ్మకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది. కొన్నాళ్లు చికిత్స తీసుకుంది. నాకు 11 సంవత్సరాలు ఉన్నప్పుడు మా అమ్మ చనిపోయింది. అమ్మ చనిపోయాక నాన్న మందుకు అలవాటు పడ్డారు. అప్పుడు మా నాన్నను చూడాలంటే భయమేసేది. నాన్న తాగి ఎప్పుడూ తిడుతుండేవాడు. ఆయన టార్చర్ భరించలేక 18 సంవత్సరాలు రాగానే ఇంట్లో నుంచి పారిపోయాను. కొన్నాళ్లు అనాథశ్రమంలో ఉన్నాను. నాకు నేనే సోలోగా బతకడం నేర్చుకున్నాను” అని చెబుతూ ఎమోషనల్ అయ్యింది.ఎప్పుడు సరదాగా, సంతోషంగా కనిపించే తేజస్వి జీవితంలో ఇన్ని కష్టాలు ఉన్నాయని తెలిసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్. ఇంట్లో నుంచి పారిపోయిన తర్వాత తినడానికి తిండి లేక ఎంతో కష్టాలు పడ్డానని.. ఒక ఫ్రెండ్ ఫ్యామిలీ సపోర్ట్ ఇవ్వడంతో చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ సినీరంగంలో అవకాశాల కోసం ప్రయత్నించానని చెప్పుకొచ్చింది.



## నేను ఎన్ని సినిమాలు చేసినా ఆ మూవీ అంటే చాలా ఇష్టం

తెలుగు చిత్ర పరిశ్రమలో ‘క్రియేటివ్ డైరెక్టర్’ అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు సుకుమార్. తన విలక్షణమైన కథనాలతో, విభిన్నమైన క్యారెక్టరైజేషన్లతో టాలీవుడ్‌లో సరికొత్త ట్రెండ్‌ను సృష్టించారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన పంచుకున్న పలు ఆసక్తికరమైన విషయాలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఒకప్పుడు మ్యాథ్స్ లెక్చరర్‌గా పనిచేసిన సుకుమార్, వెండితెరపై సినిమాల లెక్కలను కూడా మార్చేశారు. తన తొలి చిత్రం ‘ఆర్య’ తోనే ఇండస్ట్రీలో ఒక సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. అప్పటివరకు వన్-సైడ్ లవ్ అంటే కేవలం హీరో మాత్రమే ప్రేమించడం అనే కాన్సెప్ట్‌ను కాదని, “ఫీల్ మై లవ్” అంటూ తన ప్రేమను వ్యక్తపరిచే సరికొత్త సైకాలజీని చూపించారు. సినిమాలో కేవలం హింస మాత్రమే కాకుండా, కథనంలో ఉండే ఎమోషన్ ఎంతో ముఖ్యమని ఆయన నమ్ముతారు.ఈ ఇంటర్వ్యూలో సుకుమార్ సినిమా విషయాలతో పాటు తన వ్యక్తిగత ఆలోచనలను, ఫిలాసఫీని కూడా పంచుకున్నారు. మనిషి శారీరక స్థితి చాలా కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. మనం తీసుకునే ఆహారం, మన ఆలోచనలు మన శరీరాన్ని పనితీరును ఎలా ప్రభావితం చేస్తాయనే విషయాన్ని సుకుమార్ వివరించారు. ముఖ్యంగా లో-ఫ్యాట్, లో-క్యాలరీ ఉండే ఆరోగ్యకరమైన ఆహార నియమాలను పాటిస్తూనే, అది రుచిగా కూడా ఉండేలా చూసుకోవడం తన లైఫ్‌స్టైల్‌లో ఒక భాగమని సరదాగా పంచుకున్నారు.‘ఆర్య’ నుంచి నిన్నటి ‘పుష్ప’ వరకు సుకుమార్ సినిమాల్లో ప్రతి పాత్రకు ఒక లోతైన మనస్తత్వం ఉంటుంది. ఒక సినిమా ఫ్లాప్ అయినా కూడా (ఉదాహరణకు జగడం సినిమా తర్వాత) పరిశ్రమలోని తోటి దర్శకులు, రాజమౌళి వంటి వారు తనకు ఎలా మద్దతుగా నిలిచారో ఆయన గుర్తుచేసుకున్నారు. ఏ సినిమా చేసినా దాని వెనుక వంద శాతం కష్టాన్ని పెట్టడమే ఒక దర్శకుడిగా తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. కమర్షియల్ సక్సెస్‌తో పాటు కథలో ఉండే లాజిక్, క్రియేటివిటీలను సమపాళ్లలో మిక్స్ చేయడమే సుకుమార్ ప్రత్యేకత.

## దడపుట్టించే సైకో క్రైమ్ థ్రిల్లర్ ఇది.. చూడటం మొదలు పెడితే కళ్ళు తిప్పరంతే

:




ప్రస్తుతం ఓటీటీలో సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ సినిమాలదే హవా. భాషతో సంబంధం లేకుండా ఈ జానర్ సినిమాలు, సిరీస్ లను చూసేస్తున్నారు ఆడియెన్స్. ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగానే ఓటీటీ సంస్థలు కూడా ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు, వెబ్ సిరీస్ లను ఆయా భాషల్లోకి అనువాదం చేసి మరీ స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నాయి. అలా కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చిన ఓ వెబ్ సిరీస్ టాప్ ట్రెండింగ్ లో కొనసాగుతోంది. సాధారణంగా ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ల మూవీస్, వెబ్ సిరీస్ లలో కిల్లర్ లేదా క్రిమినల్ ఎవరన్నది చివరి దాకా రివీల్ చేయరు. కానీ ఈ సిరీస్ లో మాత్రం రెండో ఎపిసోడ్ లోనే సీరియల్ కిల్లర్ ను రివీల్ చేస్తారు. అతను హత్యలు ఎలా చేస్తున్నాడో చూపిస్తారు. అయినా ఈ సిరీస్ ఆసక్తిని కోల్పోదు. ఈ సిరీస్ కథ మొత్తం ఓ సీరియల్ కిల్లర్ కేసు చుట్టూనే తిరుగుతుంది. అతి చిన్న వయస్సులో ముంబై నగరానికి డీసిపి అయిన రీటా ఫెరారియా ఈ కేసును ఒక ఛాలెంజింగ్ గా తీసుకుంటుంది. ఉన్నట్లుండి నగరంలో వరుసగా హత్యలు జరుగుతూ ఉంటాయి. ఆ హత్యలు కూడా ఒకే పంథాలో జరుగుతుంటాయి. ఓ సీరియల్ కిల్లర్ పోలీసులకు ఒక చిన్న క్లూ కూడా వదలకుండా చాలా పకడ్బందీగా ఈ మర్డర్లు చేస్తుంటాడు.

## చూపులతో కుర్రకారుకు పిచ్చెక్కిస్తోన్న టాలీవుడ్ హీరోయిన్.



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్న యువ నటీమణులలో యామిని భాస్కర్ ఒకరు. సాంప్రదాయబద్ధమైన పాత్రలతో పాటు, అవసరమైనప్పుడు గ్లామరస్ పాత్రలలోనూ మెప్పించగల నైపుణ్యం ఆమె సొంతం. ఇటీవల సోషల్ మీడియాలో ఆమెకు సంబంధించిన సరికొత్త ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటో గ్యాలరీలలో యామిని సరికొత్త మోడరన్ దుస్తులలో, అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తూ అభిమానుల మనసులను దోచుకుంటోంది.యామిని భాస్కర్ ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో జన్మించింది. ఆమె అసలు పేరు యామిని వెంకట్ నాగలక్ష్మి. చదువు పూర్తయిన తర్వాత మోడలింగ్ రంగంపై ఉన్న ఆసక్తితో సినీ పరిశ్రమ వైపు అడుగులు వేసింది. 2014లో జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన ‘రభస’ చిత్రం ద్వారా ఆమె వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమె వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ముందుకు సాగింది.యామిని భాస్కర్ ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో జన్మించింది. ఆమె అసలు పేరు యామిని వెంకట్ నాగలక్ష్మి. చదువు పూర్తయిన తర్వాత మోడలింగ్ రంగంపై ఉన్న ఆసక్తితో సినీ పరిశ్రమ వైపు అడుగులు వేసింది. 2014లో జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన ‘రభస’ చిత్రం ద్వారా ఆమె వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమె వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ముందుకు సాగింది.రభస సినిమా తర్వాత యామిని నటించిన ‘కీచక’ (2015) చిత్రం ఆమెలోని నటనను నిరూపించుకోవడానికి మంచి అవకాశాన్ని ఇచ్చింది. ఇందులో ఆమె నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. అనంతరం ‘టైటానిక్’, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ‘కాటమరాయుడు’ వంటి చిత్రాలలో చిన్న పాత్రలు చేసినప్పటికీ మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2017లో ‘మున్నోడి’ అనే సినిమా ద్వారా తమిళ పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టింది.రభస సినిమా తర్వాత యామిని నటించిన ‘కీచక’ (2015) చిత్రం ఆమెలోని నటనను నిరూపించుకోవడానికి మంచి అవకాశాన్ని ఇచ్చింది. ఇందులో ఆమె నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. అనంతరం ‘టైటానిక్’, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ‘కాటమరాయుడు’ వంటి చిత్రాలలో చిన్న పాత్రలు చేసినప్పటికీ మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2017లో ‘మున్నోడి’ అనే సినిమా ద్వారా తమిళ పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com